# గోపాలదాస కృతులు

49745




రచన

కీ. శే. శ్రీ అచ్యుతన్న గోపాలశర్మ

సంకలనం

అచ్యుతన్న సుబ్బారావు



కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు

శ్లో॥ శ్రీ శేషశైల సునికేతన దివ్యమూర్తే
నారాయణాచ్యుత హరే నళినాయతాక్ష
లీలాకటాక్ష పరిరక్షిత సర్వలోక
శ్రీ వేంకటేశ మమదేహి కరావలంబం॥

# గోపాలదాస కృతులు



రచన

కీ. శే. శ్రీ అచ్యుతన్న గోపాలశర్మ

సంకలనం

అచ్యుతన్న సుబ్బారావు

# గోపాలదాస కృతులు

వెల : రూ॥ 15-00

ప్రాప్తిస్థానము :

శ్రీమతి అచ్యుతన్న వాణి
1-7-27, S.S. నగర్,
స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ,
హైదరాబాదు-500 007.

ముద్రణ :

రాజా ప్రింటింగ్ ప్రెస్,
రామంతపూర్,
హైదరాబాదు-500 013.

ప్రథమ ముద్రణ : 1000 ప్రతులు

ఈ గ్రంథ ముద్రణమునకు
తిరుమల-తిరుపతి దేవస్థానమువారు
రూ॥ 7237/-లు ఆర్థిక సహాయము చేసినారు.
వారికి నా కృతజ్ఞతలు.

-అచ్యుతన్న సుబ్బారావు



శ్రీశ్రీశ్రీ లలితానంద సరస్వతీ స్వామివారు

**పశుమం**

శ్లో॥ నమామి లలితానంద । సర్వయోగీశ్వరేశ్వరం ।
అణిమాది గుణోపేతం । ధాత్రి సంరక్షణాంకితం ।
గోత్రే పశుమలాఖ్యంతు । చరంతు మకుతో యం ।
లలితానంద గురుంవందే। సుబ్రహ్మణ్యాఽ పరాకృతిం॥

శ్రీశ్రీశ్రీ అరుణానందస్వామి

లలితానందాశ్రమము, వాడరేవు



శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః । గురుదేవో మహేశ్వరః ।

గురుస్సాక్షాత్పరబ్రహ్మః । తస్మైశ్రీ గురవే నమః ।



శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారు
కృతికర్త యిష్టదైవము

శ్లో॥ షడాననం కుంకుమ రక్త వర్ణం।
మహామతిం దివ్యమయూర వాహనం।
రుద్రస్య సూనుం సురసైన్యనాథం।
గుహం సదాఽహం శరణం ప్రపద్యే ॥



శ్రీ కోదండ రామచంద్ర స్వామివారు

శ్లో॥ రామాయ రామభద్రాయ । రామచంద్రాయ వేదసే ।
రఘునాథాయ నాథాయ । సీతాయాః పతయే నమః

# పాపరేపు శ్రీ లలితానందాశ్రమాధిపతి
# సద్గురు శ్రీ అరుణానందస్వామి వారి
# ఆశీస్సులు

శ్రీ లలితానంద సరస్వతీస్వామి వారి యనుగు శిష్యులైన కీర్తిశేషులు శ్రీ అచ్యుతప్ప గోపాలశర్మ విరచితమైన కీర్తనలను "గోపాలదాస కృతులు"గా సంకలనపరచి, ముద్రించుచున్నారని తెలిసి సంతోషమైనది. శ్రీ లలితానందాశ్రమములో జరుగు నిత్య పూజాదికములలో భక్తులు యీ కీర్తనలను పాడుచుందురని తెలియును. ఈ కీర్తనలలోని భక్తి పారవశ్యము, ఆత్మ నివేదనము, తాత్విక దృష్టి అనిర్వచనీయము. ఈ కీర్తన లన్నివేళల యందు మననము, గానము చేయదగినవి. కలియుగము నందు ముక్తి పథమున నడిపించు శక్తి సంకీర్తనమునకు కలదు. అట్టి సంకీర్తనమున కనువగు గీతమాలిక యీ గ్రంథము.

ఈ కృషి సత్ఫలితములనిచ్చి, సదా భక్తులకు శాంతిని, సన్మార్గానుకరణమును, సుజ్ఞానమును ప్రసాదించుగాక !

గ్రంథ ముద్రణమునకు పూనుకొన్న మీ ప్రయత్నమునకు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సంపూర్ణానుగ్రహము లభించుగాక !

సమస్త సన్మంగళాని భవంతు !

3-2- 993 అరుణానంద

BLESSINGS OF

SRI SRI SRI ARULANANDA SWAMIJI

Sri Lalithananda Ashram

Vadarevu, Prakasam District.

I am glad to know that the devotional songs written and sung by the close disciple of Sri Lalithananda Saraswathi Swamiji, Late Sri A. Gopala Sarma are brought out under the title "GOPALADASA KRUTHULU" in print. It is known that these songs are sung by the devotees of the Lalithananda Ashram, Pasumalai and Vadarevu during the daily poojas. The immense devotion, surrender and philosophical outlook underlying in these Keerthanas are laudable. These Keerthanas deserve recitation and singing on all occasions. Sankeerthanam has the strength to lead the devotee in the Moksha Marga in Kali Yuga and this compilation of devotional songs will help that way.

May this effort bestow successful results and PEACE, PURSUITS IN GOOD DIRECTION and GNANA to all.

Lord Sri Subrahmanya shower his Anugraha to you for taking up printing and bringing out this Book.

PROSPERITY BE BLESSED TO ALL

3-2-1993 ARULANANDA

# తొలి పలుకు

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః । గురుదేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరంబ్రహ్మ । తస్మైశ్రీ గురవేనమః ॥

శ్లో॥ నారాయణ సమారంభాం। శంకరాచార్య మధ్యమాం ।
అస్మదాచార్యపర్యంతం। వందే గురు పరంపరాం ॥

చదువరులకు ప్రణామములు !

"గోపాల దాస కృతులు" యను నీ భక్తి కీర్తనల అక్షరాకృతికర్త మాతండ్రిగారైన శ్రీఅచ్యుతన్న గోపాలశర్మగారు. లౌకిక జీవనము, పారలౌకిక జీవనానక్తి కలిసి సాగిన వారి జీవన యాత్ర కీలక నామ సం॥ భాద్రపద బహుళ తదియ ఆదివారము (13-9-1908)నాడు మొదలై కీలక నామ సం॥ చైత్ర శుద్ధ పాడ్యమి (28-3-1968) నాడు ముగిసినది. కౌండిన్యస గోత్రికులైన శ్రీ అచ్యుతన్న చిన శ్రీరాములు, శ్రీమతి సరస్వతమ్మలు వీరికి జన్మ నిచ్చిన పుణ్యదంపతులు. ఆంధ్రప్రదేశ్ నందలి ప్రకాశం జిల్లా తిమ్మసముద్రము గ్రామము మా స్వస్థలము. సాహితీ పరుల స్వానుష్ఠాన జీవనులైన పూర్వీకుల నుండి పొందిన సంస్కారము మా నాయన గారి సంపద. గాయక చక్రవర్తి శ్రీ ధేనువకొండ సుబ్బారావు పంతులు, హిందూస్తాని సంగీత విదుషీమణి శ్రీమతి పద్మావతి సాలగ్రాం, వాగ్గేయకారులు శ్రీ బొమ్మరాజు సీతారామ దాసు, తరంగగాన ప్రవీణులు శ్రీ పోరూరి వెంకట సుబ్బదాసు మున్నగు వారితో నెరపిన నెయ్యము మానాయనగారి సిరి, ఊపిరి. పిన్న వయసు నుండి భక్తి మార్గానుసరణము, భక్తి సంకీర్తనా రచనా వ్యాసంగము, ఆధ్యాత్మికుల పదసేవనము-వారికి యలవడి నవి. మా స్వగ్రామమున వెలసిన భ్రమరాంబాసమేత శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారి యారాధ్యదైవములు.

తమిళనాడులోని కాంచీపుర దివ్యక్షేత్ర సమీపమున మేల్ వళకూర్ గ్రామ శివారున పళుమల క్షేత్రము గలదు. శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆ గిరి శిఖరమున స్వయం వ్యక్తమై వెలసి యున్నాడు పళుమల గిరిపై తపస్సు చేసుకొనుచున్న శ్రీ లలితానంద సరస్వతీ స్వామి యను మహా యోగి పుంగవునితో మా తండ్రిగారికి 1944వ సం॥నుండి సాన్ని హిత్యము కలిగినది. శ్రీ లలితానంద సరస్వతీ స్వామి వారు శ్రీ సుబ్రహ్మణ్యా పరావతారమని నమ్మి వారిని సేవించి సద్గురు బోధల నంది ఆధ్యాత్మిక జీవనమును సుసంపన్నము చేసుకొన గలిగిరి. శ్రీ లలితానంద సరస్వతీ స్వామి వారియందే శ్రీ సుబ్ర హ్మణ్య స్వామి సాక్షాత్కారము పొందిరి. శ్రీ లలితానంద సరస్వతీ స్వామి వారి యాధ్వర్యమున అఖండ రుద్రయాగ దీక్ష కంకణధారులై యాగమును విరోధి నామ సం॥ కార్తీక బహుళ ద్వాదశి గురువారం నుండి పుష్యశుద్ధ పౌర్ణమి బుధవారం వరకు నిర్వర్తించిరి. శ్రీ స్వాముల వారి సంకల్ప ప్రోత్సాహ ముతో ''శ్రీ లలితానంద సరస్వతీ విలాసము లేక ముక్తిమార్గము'' యను వేదాంత గ్రంధమును సరళమగు నాంధ్రభాషలో రచించిరి. ఆ గ్రంధ పీఠికయందు మా నాయన గారిట్లు వ్రాసియున్నారు :-

"బాపట్ల తాలూకా సంతరావూరు గ్రామమున ప్రభుత్వ ఆంగ్లేయ వైద్యులుగనున్న నా మిత్రులు శ్రీ చల్లా విశ్వనాథం గారి యింట నేడాది క్రిందట నొకనాటి యుదయము జపము చేసుకొనుచుండ శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారు నాకు గోచరించిరి. అది కలయో జాగ్రదవస్థయో తెలియ జాలను. ఒకానొక పుస్తకము ను వారికి చదివి వినిపించినట్లు గోచరించెను.''

''సుబ్రహ్మణ్య భజనావళి'' యను పేర అనేక కీర్తనలు, నామావళులు, తత్వములు సంగీత సంప్రదాయము ననుసరించి "పళుమలవాస - గోపాలదాస" యను మకుటముతో రచించి,

గానము చేసిరి. గురుపూజా విధానము, దేవీ పూజా విధానము యనునవి మా నాయనగారి యితర యముద్రిత రచనలు. వారు శ్రీకృష్ణ లీలా తరంగ గానము చక్కగా చేసెడివారు. హరికథా గానకళ నభ్యసించి స్వరరాగ తాళాది సంగీత ముఖ్యాంగములను చక్కగా నిర్వహించుట నేర్చిరి. వారి రచనలు కొన్నింటిని "శ్రీరామ భజనావళి'' "శ్రీ హరిహర సేవాలహరి' యనుపుస్తకము ల యందు ప్రచురించిరి. కాని ఎక్కువ భాగము యముద్రిత ముగా నుండి పోయి, యీనాటికి వెలుగుచూడ నోచుకొనుచున్నవి. వీరు పశుమల క్షేత్రమునందును, చీరాల సమీపమున వాడరేవు గ్రామము నందును యున్న శ్రీ లలితానందాశ్రమములయందు శివలింగ ప్రతిష్ఠలు చేసిరి.

వీరి కీర్తనలను శ్రీమతి కాకుమాను పుష్పావతీ దేవి, శ్రీ బొమ్మరాజు గోపాలకృష్ణమూర్తి, శ్రీ కొణికి సత్యనారాయణరావు, శ్రీమతి కొణికి సత్యలక్ష్మి సరోజిని, శ్రీమతి కర్పగం రంగాచారి, శ్రీ కర్లపాలెం చంద్రమౌళి, శ్రీమతి యం. అంజన, శ్రీమతి అమృతస్న కామేశ్వరి, శ్రీ అద్దంకి త్రివిక్రమశర్మ మున్నగువారు గానము చేయుచున్నారు.

వీరి రచనలు సంగీత సాహిత్యపరముగా విశిష్టములై కచ్చేరి సాంప్రదాయమునకును, గోష్ఠి గానమునకును వివిధ సందర్భముల యందు దైవారాధనకు యనుకూలముగానున్నవని విజ్ఞుల, సంగీత జ్ఞుల యభిప్రాయము.

ఆధ్యాత్మిక చింతనలో జీవితము గడుపుకొనుచు తన అరువది యవ యేట 28-3-1968 (కీలక నామ సంవత్సరాది) తేదిన వీరు పరమపదించిరి.

వారి జీవిత కాలము నుండియే వారి రచనలను కీర్తనలను, ముద్రింప జేయవలెనను యాశయమున్నను, ఏదోతెలియని అశక్తత,

పరిమిత వనరులు ఆ కార్యక్రమమును కొనసాగనీయలేదు.

ఇటీవల యొకనాడు మా పిన తండ్రి విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందంగారు (తిరుపతి) మాయింటికి వచ్చి ప్రసంగవశమున "మీనాయనగారి కీర్తనలేమైనవి? ముద్రించలేదా?" యనిప్రశ్నించి, మాయశక్తత తెలిసికొని, తిరుమల - తిరుపతి దేవస్థానము వారిట్టి రచనల ముద్రణమున కార్థిక సహాయ మందించెదరని, వారి నాశ్ర యించమని ప్రోత్సహించిరి. ఇది కేవలము భగవత్ప్రేరితమే. మా నాయనగారి యముద్రిత కీర్తనలను భద్రపరచి యిన్ని ఏండ్లు కాపాడిన ఘనత శ్రీ కొణికి సత్యనారాయణ రావు గారిది. అలిఖిత ముగానున్న కొన్ని కీర్తనలు, యితర రచనలు అభ్యసించి, గానము చేసుకొనుచున్న వారినుండి సేకరించి సంకలనము చేయుట నాకు కల్గిన మహద్భాగ్యము. వారు చిన్నతనముననే రచించిన ''ఎంతని దండింతురా'' యను కీర్తన పూర్తి పాఠము నాకు నా పిన తల్లి కీ॥ శే॥ శ్రీమతి మద్దాలి సుశీలా దేవి ద్వారా తెలిసినది. ''రాధా మాధవము" యను సంగీత రూపకము శ్రీమతి కొణికి సత్యలక్ష్మీ సరోజిని ద్వారా లభ్యమైనది.

"గోపాలదాస కృతులు" యనునీ గ్రంథ సంకలనము నందు మా తల్లిగారు శ్రీమతి జయలక్ష్మి, నా సోదరులు శ్రీ అనంతకృష్ణ శర్మ, శ్రీ అనంతరామ శర్మ, చిరంజీవులు నా సోదరుడు దక్షిణా మూర్తి, నా సోదరి శ్రీమతి పూనపాటి లలిత (సుబ్బులు) ఎంతో సహకరించిరి.

ఈగ్రంథ ప్రచురణమునకు తిరుమల-తిరుపతి దేవస్థానము వారు దయతో రూ॥ 7237/- లు ఆర్థికసహాయము నందించినారు. వారికి నా కృతజ్ఞతలు

సంకలనపు ప్రూఫులుదిద్ది ముద్రణాస్ఖాలిత్యములు రాకుండుటకు

నాతో మా చిరంజీవులు గోపాలశర్మ, నాగరాజ కుమారి, చి॥ లక్ష్మీనారాయణశర్మ, నా శ్రీమతి వారు యందించిన సహకార మమూల్యము

మా నాయనగారి కీర్తనలను గానము చేసి, క్యాసెట్ నొక్కించి దానిని శ్రీ కొండికి సత్యనారాయణరావు గారు, శ్రీమతి K.S.L. సరోజిని గారు ఇటీవల విడుదల చేసిరి. వారికి నాహృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ కీర్తనల సంపుటికి "కృతిప్రశంస" చేసిన శ్రీ కొండికి సత్యనారాయణరావు గారికి, "అభిప్రాయము" వెలువరించిన మహామహోపాధ్యాయ, సంగీత చక్రవర్తి శ్రీ నూకల చిన సత్యనారాయణ గారికి శ్రీ బొమ్మరాజు గోపాలకృష్ణమూర్తి గారికి, శ్రీ పేరాల లక్ష్మణరావు గారికి మరియు మృ[illegible]విద మృదంగ ప్రవీణ శ్రీ వంకాయల నరసింహం గారికి నా ధన్యవాదములు.

వాడరేవు శ్రీ లలితా నందాశ్రమాధిపతి శ్రీశ్రీశ్రీ అరుణానందస్వామి వారు నా యీ ప్రయత్నమును ఆశీర్వదించి యనుగ్రహించినారు. వారి దయాలబ్ధమైన మానసిక శక్తితో మా యీకృషి కొనసాగించితిమి. వారి యాశీస్సులు నిరంతరము మాకు లభించవలెనని ఆకాంక్షించుచున్నాము.

ఈ పుస్తకమునందేవైన అచ్చు పొరబాట్లున్న మలి ముద్రణమున సరి చేసుకొందుము.

సకాలములో యీ గ్రంథమును చక్కగా ముద్రించిన రాజా ప్రింటింగ్ ప్రెస్, రామంతపూర్, హైదరాబాద్ వారికి నా కృతజ్ఞతలు.

ఈ కీర్తనలను తమ కచ్చేరీలలో గానము సేయుడని గాయకులను కోరుచున్నాను. భజనావళులను గోష్ఠి గానములలో వినిపించుడని భక్తిగాన కోవిదులకు మనవి చేయుచున్నాను.

ఇం. నెం. 1-7-27, S.S. నగర్,
వీధి నెం. 8, హబ్సిగూడ, — భవదాశీర్వచనాభిలాషి,
హైదరాబాదు-500007 — అచ్యుతస్న సుబ్బారావు
తేది 10-5-1993 — సంకలన కర్త.



శ్లో॥ గజాననం భూతగణాది సేవితం।
కపిత్థ జంబూ ఫలసార బక్షితం।
ఉమాసుతం శోకవినాశ కారణం।
నమామి విఘ్నేశ్వర పాద పంకజం॥



శ్లో॥ షడ్వక్త్రం శిఖివాహనం త్రినయనం। చిత్రాంబరాలం కృతం।
శక్తిం వజ్రమసిం త్రిశూలమభయం। ఖేటం ధనుశ్చక్రకం।
పాశం కుక్కుట మంకుశం చ వరదం। హస్తైర్దధానం సదా।
ధ్యాయేదీప్సిత సిద్ధిదం శివసుతం। స్కంధం సురారాధిపమ్॥



శ్లో॥ యాకుందేందు తుషారహార ధవళా। యాశుభ్ర వస్త్రాన్వితా।
యావీణా వరదండ మండితకరా। యాశ్వేతపద్మాసనా।
యాబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిః। దేవైస్సదా పూజితా।
సామాంపాతు సరస్వతీ భగవతీ। నిశ్శేష జాడ్యాపహా॥

# కృతి ప్రశంస

శ్లో॥ వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతురుత్యభధీయతే
వాచం గేయంత కురుతే యస్సవాగ్గేయ కారకః

తన వాక్కును గేయముగా రచించి గానము చేయగలవాడు వాగ్గేయకారుడు. ఉత్తమ కవికుండే లక్షణములతో పాటు తానే శాస్త్రీయముగా గానము చేయగల వాడైయుండుట ఉత్తమ వాగ్గేయ కారుని లక్షణము.

ఇట్టి లక్షణములుగల మన తెలుగు వాగ్గేయకారులలో పేర్కొన దగిన వారిలో అన్నమాచార్య, రామదాసు, త్యాగరాజు మున్నగు మహనీయులు గలరు. వీరికోవకు చెందినవారీ కీర్తనల రచయిత శ్రీ శ్రీ. అచ్యుతన్న గోపాల శర్మగారు. వీరు సహజ వాగ్గేయకారులు. మంచి కల్పనాశక్తి గలవారు. పిన్నతనము నుండియే ఆధ్యాత్మిక చింతన గలవారు. గీర్వాణాంధ్ర భాషల యందు ప్రావీణ్యము గలవారు వీరి సంగీత రచనలు భక్తిరస ప్రధానములు సరళ సంస్కృత భాషయందును, తెలుగు సంస్కృత మిశ్రమందును, గ్రాంధిక శిష్ట వ్యవహార శైలిలో, సరసమైన పదములతో కర్ణానందముగా రచనలు సాగించిరి.

తమ కీర్తనలలో కల్యాణి, కాంభోజి, శంకరాభరణము మోహన, బిలహరి మున్నగు సుప్రసిద్ధ కర్ణాటక రాగములేగాక బేహాగు, భాగేశ్వరి, బృందావన సారంగ మున్నగు హిందుస్తాని రాగములు గూడా వాడుట వీరి సంగీత పరిజ్ఞానమునకు నిదర్శనము.

వీరు లలితానంద సరస్వతీ యను యతీంద్రుల సేవించి, వారి వలన ఉపదేశము బొంది, బహుకాలము వారి శుశ్రూష చేసి వారి అనుగ్రహమునకు పాత్రులైరి.

తమిళనాడు యందలి ఆర్కాటు జిల్లా, తిండివనం సమీపమున గల పశుమల క్షేత్ర పాలకుడైన వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధ్య దైవముగా నెంచి ఆ స్వామిపై పెక్కు కీర్తనలు రచించి గానము జేసిరి. చక్కని శృతి, లయ జ్ఞానముతో, తన్మయత్వముతో స్వీయకృతులు గానము చేసెడివారు. ప్రత్యక్షముగా వారి గానము వినుటయేగాక, వారి కృతుల నభ్యసించి గానము చేయు భాగ్యము నాకబ్బినది.

వీరి కీర్తనలలో పల్లవి, అనుపల్లవి చరణములు గాక మధ్యమ కాల సాహిత్యము (మిశ్రము) గాన నగును. ఉ.దా. "జయజయ వేంకటరమణా(ఖూండు)తిరుపతి వెంకటరమణా(బృందావనసారంగ) శ్రీ రాజరాజేశ్వరి (మోహన) మున్నగు రచనలెన్నియో గలవు. ఇట్టి ప్రయోగము సంగీత త్రిమూర్తులలో నొకరైన ముత్తుస్వామి దీక్షితర్ కృతులలో గాన నగును. "రామరామ శ్రీరామ దశరథరామ (గౌళ) బిరాన నను బ్రోవ తరలి వచ్చితివమ్మ (భైరవి) తోడి రాగములో'' ఎవ్వరీ కలిలోన, మొదలగు విళంబకాల కీర్తనలు నెరవల్, స్వరకల్పన చేయుట కనుకూలముగా నుండి సంగీత కచేరీలలో రక్తిగా గానము చేయుటకు వీలుగా నున్నవి.

"మేలుకొనవే విశ్వజననీ" యను మేలుకొలుపు కీర్తనలో మూలాధార స్వాధిష్ఠాన కుండలినీ యోగసాధన వివరింపబడినది.

ఒక సూక్తి మాటలలో చెప్పుటకంటె, పద్యములోను అంతకంటె గేయ రూపములోను చెప్పిన సామాన్యం త్వరగా నాకర్షించును. "చెడేదారి తెలిసి బాగుపడేదారి తెలియలేదు. అను ముఖారి రాగ కీర్తనలోను," దారి తెలియని దీనుడరా (సావేరి) "ముచ్చటకై భక్త వేషము వేసి మురిసితే" (కాంభోజి) మున్నగు కీర్తనలో అనేక సూక్తులు ప్రవచించబడినది. "తమ్ముడా ఒక మాట దెల్పెదరా" "వేదవేదాంత సంవేద్యము" (ముఖారి) యను కీర్తనలు చక్కని తత్వములు.

వీరు తీర్థ యాత్రలలో దర్శించిన ఆయా క్షేత్ర స్వాముల నుద్దేశించి అనేక కృతులు చెప్పిరి.

| | |
|---|---|
| తిమ్మసముద్రం | :- ఎంతని దండింతురా |
| తిరుపతి | :- తిరుపతి వెంకటరమణా |
| పళుమల | :- గణనాయకం భావయ (నాట) |
| సింగరకొండ | :- సింగరాద్రి హనుమంత (మోహన) |
| తాడికొండ | :- వేణుగోపాల (మోహన) |
| త్రివేణీ సంగమం | :- గంగా యమునా సరస్వతీ (దర్బారు) |
| షిర్డి | :- సచ్చిత్త శాయీ ప్రణవాంక శాయి (హంస నాదం) |

యింకను రామ, కృష్ణ, శివ, అంబ, వెంకటేశ్వర దేవతా మూర్తులపై అనేక రచనలు గావించి సర్వదేవతా సంస్తుతి గావించిరి.

వీరి పూజ కీర్తనలు (ఆహ్వానం, ఆసనం, ధ్యానం, అర్ఘ్యం స్నానం, నైవేద్యం, హారతి మొ॥ నవి) త్యాగరాజ ఉత్సవ సాంప్రదాయ కీర్తనల బోలియున్నవి.

"చేటిరో యిదేటి మాట నమ్మజాలనే" (బేహాగ్) "కొమ్మరోవాని దినుసు తెలియక మోసపోయితినే" (భాగేశ్వరి) యను జావళీలు సుప్రసిద్ధములు.

హైదరాబాద్, కొత్త నల్లకుంట, రామాలయ ప్రాంగణ మందు గత 23 సంవత్సరములుగా సంగీత సేవ జేయుచున్న శ్రీ రామగాన సభ ఆధ్వర్యములో నిర్వహింపబడు సంగీత గోష్ఠులలో వీరి కీర్తనలు అనేక మంది సంగీత విద్వాంసులచే గానము చేయబడి ప్రచారము పొందినవి.

భక్తియుతమైన సంగీతము మోక్షప్రదమని త్యాగరాజస్వామి వారి సిద్ధాంతము. అట్టి భక్తిరస ప్రధానమైన కృతులు రచించి గానము చేసిన శ్రీ గోపాల శర్మగారు ధన్యజీవులు; జీవన్ముక్తులు. భగవదనుగ్రహము వలన అనతి కాలములో వీరి రచనలు యింకనూ బహుళ ప్రచారము పొందవలెనని నా ఆశయము. సంగీతజ్ఞులు, భక్తులు వీ కీర్తనలు గానమొనర్చి భగవత్కృపకు పాత్రులై తరింతురు గాక.

కొణికి సత్యనారాయణ రావు
కార్యదర్శి, శ్రీ రామగాన సభ,
ఇం. నెం. 2-3-1144/16,
న్యూ నల్లకుంట,
హైదరాబాదు-500 044.

Om Sri Sai Ram

Maha Mahopadhyaya
Dr Nookala Chinna
Satyanarayana

Head of the Dept. of
Vocal Music
Telugu University,
Hyderabad.

Phone : 821061
SUNDARA KRIPA
6-1-349/1
Padmarao Nagar,
Secunderabad-
500 025.
6-5-92

ఓం శ్రీం

మహాభక్తుడు, సంగీత సాహిత్య కోవిదుడు, సహజకవి శ్రేష్ఠుడు, సహజ వాగ్గేయకారుడు, కీర్తిశేషులు శ్రీ అచ్యుతన్న గోపాలదాసులవారు సుమారు నూట ఏభై కృతులను రచియించి తాను స్వయంగా పాడి, కొంత మంది శిష్యులకు నేర్పి ప్రచారం చేసారు.

ఈ కృతులలో మధ్యమ కాలకృతులు, విళంబకాల కృతులు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి మీద, శ్రీ రాములవారి మీద, శ్రీ అంబపై ఇంకా తక్కిన దేవుళ్ల మీద స్తోత్ర రూపంగా రచించారు.

వీరి ముద్ర "పశుపతేశ గోపాలదాస" అని ఉంచుకున్నారు.

సరళమైన భాష సంగీతానికి అనుకూలమైన మృదువైన పదాలతో కృతులు చాలా రుచిగా మధురంగా ఉన్నాయి

ఈ కృతులు సంగీత విద్వాంసులు సంగీత కచేరీలలో పాడడానికి అనుకూలంగా ఉన్నాయి అనడానికి సందేహం లేదు.

ఈ కృతులను స్వరపరచి ముద్రించి సంగీత విద్వాంసులు పాడిన బహుళ ప్రచారం అవుతాయి.

భక్తి రంజని కార్యక్రమాలలో పాడి, సంగీత కళాశాలల పాఠ్య ప్రణాళికలలో ఈ కృతులను చొప్పించినచో ఈ కృతులకు న్యాయం చేకూరుతుంది అని నా దృఢ విశ్వాసం.

ఇట్లు
బుధజన విధేయుడు
నూకల చిన్న సత్యనారాయణ

# BHARATI KALA VIHARA

(Run by Vignana Vihara Society)

Mridanga Kovida, Gudilova-531173
Mridanga Praveena,
Vankayala Narasimham Date : 22-3-93
B.Sc., B A., B.Ed.,
AIR Artiste Principal

శ్రీ అచ్యుతన్న గోపాలశర్మగారు రచించిన "గోపాలదాస కృతులలో" కొన్ని విశాఖపట్నంలో శ్రీ బొమ్మరాజు గోపాలకృష్ణ మూర్తిగారు, నా ఆప్తమిత్రులు శ్రీ ఎ. త్రివిక్రమ శర్మగారూ గానం చేయగా విని ఎంతో తన్మయత్వం పొందేను. భక్తి భావ భరితంగా మృదు మధురంగా ద్రాక్షాపాకంలో సాగిన వీరి కీర్తనలు ప్రయత్న పూర్వకంగా పాండితీ ప్రకర్ష నిమిత్తం వ్రాసినవి కావనిపించింది. భాగవత ఆంధ్రీకరణ విషయంలో బమ్మెర పోతన గారు చెప్పుకొన్నట్లు ఆ పరమేశ్వరుడు పలికించగా, భగవదనుగ్రహాన్ని భవతరణాన్ని కోరిన శర్మగారు కలం కదిలించేరు. ఇది అందరికి సాధ్యపయే విషయం కాదు.

శ్రీ గోపాల శర్మగారు మహా భక్తులు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సాక్షాత్కారం పొందిన సిద్ధులు, నైష్ఠికులు, అధ్యాత్మికోన్నతి పొందిన వారని విన్నాను. అందువల్లనే వీరి నుంచి ఇటువంటి అమృత గుళికలు మనకు లభించేయి. అర్థం, భక్తి భావాలకు అగ్ర తాంబూలం ఇచ్చిన వీరి కీర్తనలు భక్తులు, గాయకులు వారివారి ప్రజ్ఞ, మనోధర్మం అనుసరించి వేరువేరు రాగాలలో, బాణీలలో పాడినా రసభంగం చెందకుండా, మనోజ్ఞంగా ఉండి ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నాయి.

అందువల్ల వీరి కృతులు కూడా భద్రాచల రామదాసు, అన్నమయ్య వంటి మహామహుల రచనలవలె కలకాలం నిలచి ఆస్తిక ప్రపంచంలో ఆదరణ, ప్రచారం పొందుతాయనటంలో సందేహం లేదు.

ఎన్నో శ్రమలకోర్చి కీర్తనల ప్రచురణకు రచయిత కుమారులు శ్రీ సుబ్బారావుగారు చేస్తున్న కృషి, పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం వారందిచ్చిన ఆర్థిక సహాయం ఫలించి ఈ కీర్తనలు అచిర కాలంలో ఆంధ్ర సంకీర్తనా మణిహారంలో సముచిత స్థానాన్ని పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

వంకాయల నరసింహం

ఓం శ్రీసాయిరాం

P. LAKSHMANA RAO, IRS
Asst. collector of customs
& central Excise (Retd.)

Plot No. 83, Sector 5,
M.V.P. Colony,
Visakhapatnam

# అభిప్రాయము

శ్రీతిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సహాయముతో తమ తండ్రిగారగు శ్రీఅచ్యుతన్న గోపాలశర్మగారి రచనలన్నింటిని "గోపాలదాస కృతులు" యను పేర ముద్రణ మొనరించు చున్నట్లుగా తెలుపుతూ, తత్సందర్భమున నా అభిప్రాయమును అందజేయవలసినదిగా మాన్యులు శ్రీ అచ్యుతన్న సుబ్బారావుగారు కోరినందున నా శక్తిమేరకు నాకు తోచిన నాలుగు మాటలు సహృదయులగు పాఠకోత్తముల కందించుట నా విద్యుక్త ధర్మముగా భావించి సవినయంగా మనవి చేసుకొను విన్నపమిది.

ఇవి భక్తిరస ప్రధానములైన కృతులు. "భగవంతుని యందు గల అనురక్తియే భక్తి-మోక్ష సాధనకు భక్తియే ఉత్తమోత్తమమైన మార్గము" అన్నారు పరమాచార్యులు. సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము కలదే మనసా" అన్నారు శ్రీ త్యాగయ్యగారు. అట్టి సన్మార్గావలంబనులగు గోపాలశర్మగారి కృతులలో సంగీత రత్న త్రియములో ఒకరగు శ్రీ త్యాగరాజస్వామి వారి మాధుర్య గుణము ప్రస్ఫుటంగా కనుపించుట ఒక విశేషముగా చెప్పుకొనుటలో తప్పు లేదేమో

ఈ "గోపాలదాస కృతులు" శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర-శ్రీ రాజరాజేశ్వరి శ్రీ వేంకటేశ్వర యిత్యాది సకల దేవతారాధనకు సంబంధించినవై, భక్తిరస ప్రధానములై ముక్తిదాయకము లగుట; తేటతెల్లమగు తెలుగులో సర్వజనామోదమై యుండుట, ప్రతి యొక్క తెలుగువాని అదృష్టంగా భావించవలసి యున్నది.

శ్రీశ్రీశ్రీ లలితానందస్వామి వారి శిష్యులై శ్రీసుబ్రహ్మణ్యో పాసకులై శ్రీస్వామి సాక్షాత్కారమందిన మహానుభావుడు శ్రీగోపాల శర్మగారు.

తెలుగునాట యీ గోపాలదాస కృతులు ప్రతియింటా విని పించాలి. ఆనాడు రచయితకు మనసా కృతజ్ఞతలు చెల్లించిన వారమౌతాం మనమందరం.

అమూల్యములగు యీ సంకలనమునకు అన్నిటనూ చిన్న వాడనగు నావంటి సామాన్యునకు యీ మహదవకాశము లభించుట జన్మజన్మల పుణ్య విశేషంగా భావిస్తూ, యీ సదవకాశము నొసగిన మాన్యులు శ్రీ అచ్యుతన్న సుబ్బారావుగారికి మనసా నా కృతజ్ఞ తాంజలులు. స్వస్తి.

బుధజన విధేయుడు

పేరాల లక్ష్మణరావు

ఓం శ్రీలలితానంద సరస్వతీ సద్గురవే నమః

# అభిప్రాయము

మహనీయులను గురించి వారి కీర్తనా రచనల గురించి వ్రాయుటకు సమర్థుడను. శ్రీశ్రీశ్రీ లలితానంద సరస్వతీ స్వామి వారి కృప వలన కీ॥శే॥ అచ్యుతన్న గోపాలశర్మ గారితో విడనాడని సాంగత్య మేర్పడుటచేత వారికి కృతజ్ఞత తెల్పుకొను రీతిని మహద్భాగ్యముగా నెంచి నా అభిప్రాయముల దెల్పుకొనుచున్నాను

శ్రీ అచ్యుతన్న గోపాలశర్మగారు పరమ నైష్ఠికులు. ఆత్మావలోక నా దృష్టి మెండు. విమర్శక జ్ఞాని. అర్ష సంస్కృతి గలవారు. వేదోపనిషద్వాక్యముల గూఢముల నెఱిగినవారు. బహుగ్రంథ భాషా పరిచయము గలవారు. సంగీత రసజ్ఞులు. పూర్వ జన్మార్జిత పుణ్య విశేషముచే శ్రీశ్రీశ్రీ లలితానంద సరస్వతీస్వామి వారి సేవా భాగ్యమేర్పడినది. శ్రీ స్వామివారి సంకల్ప ప్రోత్సాహములే వీరి అద్భుత కీర్తనా రచనములకు పునాది యైనవి. శ్రీ స్వామివారి కరుణను వీరు, శ్రీస్వామి స్వయముగా నిర్వహించిన రుద్రయాగమునకు దీక్షవహించుట జరిగినది. అందువలన రుద్రయాగ సందర్భమున యేర్పడిన తన యనుభవములను తన కీర్తనలలో పొందు పరచిరి శ్రీ అచ్యుతన్న గోపాలశర్మగారు రచియించిన 'భజనావళి' లోని శ్రీ లలితానందాష్టకములో, నాదనామక్రియ-అది తాళములో

ప॥ భజ శ్రీ లలితానంద గురుం భజ
భజరే సద్గురు మూఢమతే
త్యజరే దుర్గుణ సముదాయమ్ముల
నిజమిది మోక్షపు మార్గమురా ॥భజ॥

1. నేను నీవనెడి యహమును వీడి
నాది నీదనెడి యజ్ఞత వీడి
సర్వము దేవుని మహిమయె సుష్మని
సత్యము దెల్పిన సద్గురు స్వామి ॥భజ॥

ఇట్లు ఎనిమిది చరణములు రచించి తన ఎనిమిదవ చరణములో శ్రీ స్వామివారి కంకితముగా

8. పశుమల యందున వేంచేసిన శ్రీ
పశుపతి తనయుని నమ్ముమురా
కలిలో జనులకు శుభముల నొసగగ
సంభ్రమం డనుచును తెలిపిన స్వామి ॥భజ॥

యని శ్రీస్వామివారి శ్రీసుబ్రహ్మణ్య స్వరూపులుగా వర్ణించిఉన్నారు తత్వమంటే యెరుగని సామాన్యునికిని యర్థమగునట్లు తన, ముఖారి-ఆట కీర్తనములో

ప॥ వేద వేదాంత సంవేద్యము వరయోగ
సాధ్యమౌ సుజ్ఞానము-తెల్పెద వినరా
తత్త్వార్థముల సారము

చ॥ పోరామి తెలిసి, సంస్కారములంది వి
కారములణచి, కుమార గురుని చే
తీరము గనరా, పెద్దలు బోపు మార్గమిదేరా .. యనుచు

సంసారములో మునిగియున్న మనకు సంసారమంటే ఎట్టిదో ఈ కవి చెప్పుచున్నారు. ఈ శరీరమును గురించి పై కీర్తనలోనే

పంచరంగుల బొమ్మరా, ఈ దేహము
వంచనలకు సొమ్మురా
వట్టి కంతల తొట్టి, పుట్టుకంపుల చట్టి
సిగ్గుచేటు, నీటిబుగ్గ రీతిని దాటు
ఆరు గుణముల మాటురా-బడుమైనట్టి
యీాషణముల మూటరా ....

అంటూ యింకను ఎన్నెన్నో సాంసారికానుభవములను సూచింకించుచు, వాటినుండి బయల్పడుటకు మార్గముల తన కీర్తనలో చూపించుచు శ్రీ స్వామివారికి అంకితముగా

'వాసిగా గోపాలదాసుని
దోసమెంచక బ్రోచినాడు
ఇందుధర పుత్రుండు లలితా
నందగురుడై వెలసినాడు' ...అని కీర్తన ముగించిరి.

భగవంతుని పొందుట కడ్డుపడు దురభిమానమును దూరము చేసి, శరణాగతుడై, భగవంతుని యందు అభిమానమును పొందిన దాసుని యందు స్వామికి భక్త వాత్సల్యమేర్పడును.

ఈ భావమును కలిగించు శ్రీ అచ్యుతన్న గోపాలశర్మగారి ఈ కృతిని తిలకించుడు.

కేదారగేళ—ఆది

ప॥ అభిమానము వదలితె, నీ
యభిమానము పొరకురా ॥అభి॥

అ॥ విభుడవై సకలకాము, సు
రభివై, భక్త వరదుడైన కార్తికేయ! దు ॥రభి॥

ఓ స్వామీ! త్రికరణ శుద్ధిగ నిన్ను నమ్మలేక, నేమనిష్ఠలను మరచి, నేరములను చేసిన వాడనైతిని. అని దీనుడై ఈ విధంగా స్వామికి నివేదించుకున్నారు.

శుద్ధ సావేరి—ఆది తాళము

ప॥ నేరములే చేసితి స్వామి!
నీపము పాల్రోలితి

అ॥ సారములేని సంసార భారమున
వారము నీ పాద వనజముల మఱచి ॥నేర॥

చ॥ మనసుదొక దారి, తనువు వేరే దారి
మాట మరియొక దారిరా, స్వామీ!
మాట మరియొక దారిరా....
నను దర్మ పథము తప్పనీకు
పశుపల ధర్మాసన! గోపాలుడ నీ దాసుడ ॥నేర॥

అని తన అకించిత భావాన్ని తెల్పుకున్నారు గోపాలశర్మగారు 'వట్టి యిచ్చకములకును, భేషజములకును ఎంతో మెప్పు గల్గుట చేత, స్వామీ! తప్పే గెల్చెనురా' అని

బారువ రాగము, అట తాళములో

"ప॥ గురుదేవ గురుదేవ గురుదేవరా!
లలితానంద గురుదేవ కరుణించరా స్వామీ!
దారిచూపి కావరా"
అను కీర్తనలో అనేక భావముల తెల్పుకొని యున్నారు.

ఇట్లు భక్తిచే, చనువుచే, గురుభక్తిచే, శ్రీ స్వామివారిని సుమారు ఎనుబది కీర్తనల రచించి, శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ పశుమల యందాశ్రమము నందలి లలితానంద సరస్వతీ స్వామివారికి పశుమల లలితా నందేశ్వంకితముగ కీర్తనా రత్నములను నివేదించి శరీరమును చాలించిన మహాత్మునకు నా నమోవాకములు

ఈనాటికి శ్రీగోపాలశర్మగారి పుత్ర సంతానము తమ తండ్రి గారి రచనలను ఒక పొత్తము "గోపాలదాస కృతులు" గా ముద్రింపించినందులకు శ్రీశ్రీశ్రీ లలితానంద సరస్వతీ స్వామివారి సత్కృప ఎల్లవేళల వారిపై ప్రసరించుగాక !

ఇట్లు
బొమ్మరాజు
గోపాలకృష్ణమూర్తి
2-3-1993

Plot No. 42, D.No. 7,
4th Street, Mohanapuri,
Adambakkam, Madras
Pin : 600088.

—— X ——

## సద్గురు స్తుతి

శ్లో॥ జయతు జయతు స్వామిన్ వాంఛితార్థ ప్రదాత
జయతు జయతు దేవో సచ్చిదానంద రూప ।
జయతు జయతు లోకాలోక విస్తార కీర్తే ।
జయతు జయతు లలితానంద కారుణ్యమూర్తే ॥



కృతికర్త

కీ॥ శే॥ అచ్యుతన్న గోపాలశర్మ

తిమ్మసముద్రం, ప్రకాశం జిల్లా

జననం : 13-9-1908 మరణం : 28-3-1968

శ్లో॥ సర్వార్థ దమరంగాయ । జ్ఞాన బీజప్రదామర ।
పితృదేవ నమస్తేఽస్తు । సకలాభ్యుదయప్రద ।



అమృతన్మ సుబ్బారావు

సంకలనకర్త



కీ॥ శే॥ శ్రీ అచ్యుతన్న గోపాలశర్మ

[illegible]

[illegible]

[illegible]



కృతికర్త

## అంజలి

మ॥ లలితానంద యతీంద్రు సేవకతనన్ లాలిత్య మొప్పారగాఁ
పలికెన్నిందు గళమ్ము కీర్తనలఁ సొంపారంగ సద్భక్తితో
ఫలితార్థంబు సుఖంబు శాంతియును సౌభాగ్యాది సంపత్తియున్
కలిదోషంబు నివృత్తియౌ నుతిని యోంకారార్థ నైపుణ్యనిన్ ॥

— అచ్యుతన్న సుబ్బారావు

# అనుక్రమణిక


| కీర్తన | పుట | కీర్తన | పుట |
|---|---|---|---|
| గణనాయకం | 1 | మనసు నిలుపజాల | 15 |
| ఇందిరా రమణ | 1 | మరకతవల్లీ | 16 |
| తిరుపతి వెంకటరమణ | 2 | దినమొక | 16 |
| రామరామ శ్రీరామ | 2 | వల్లీనాథుని సేవ | 17 |
| హిమగిరి తనయే | 3 | నేరములే చేసితి | 18 |
| ఓ జగదీశ్వరి | 3 | విన్నాను నీ దివ్యకథలు | 18 |
| కార్తికేయా | 4 | నీ యనుగ్రహము | 19 |
| సాధు పోషణా | 4 | తరముగాదురా | 19 |
| దేవాదిదేవా | 5 | బిరాన నను బ్రోవ | 20 |
| హరహర మహాదేవా | 5 | కొమ్మరో | 21 |
| జయజయ వెంకటరమణ | 6 | చేటికా | 21 |
| వల్లీ మనోనాథం | 6 | జయజయ శంభో | 22 |
| పశుపతి తనయా | 7 | ఏమి కారణము | 22 |
| వేణుగోపాల | 7 | దొరకునా | 23 |
| శంకరా మహాదేవ | 8 | ముచ్చటకై | 23 |
| జయజయ సుకుమారా | 8 | క్షమాగుణ | 24 |
| స్కంధం భజరే | 9 | ఎవ్వరీ కలిలోన | 24 |
| కారుబారులు | 9 | అంతట నీవై | 25 |
| నీవున్నావని | 10 | గంగా యమునా | 25 |
| యోచన చేసెదవా | 10 | నన్ను గాంచు | 25 |
| ఎంతటి ధన్యుడనో | 11 | ఇంత బిరుసు | 26 |
| దేవసేనా మనోహరా | 11 | ఏకాకి నైతిరా | 26 |
| సింగరాద్రి హనుమంత | 12 | స్వామి వెడలే | 27 |
| మర్మమేమయా | 13 | అపరాధ శతానిమే | 27 |
| పరాఙ్ముఖమేమయా | 13 | ఓంశక్తి ఓంశక్తి | 28 |
| శ్రీ రాజరాజేశ్వరీ | 14 | శరణు శరణు | 28 |
| వంచన సేయకువే | 15 | సచ్చిత్త సాయీ | 29 |


(త్రిప్పి చూడుడు)

| కీర్తన | పుట | కీర్తన | పుట |
|---|---|---|---|
| ఓం నమశ్శివాయ | 30 | మేలుకొనవే | 52 |
| చెడేదారి తెలిసి | 31 | మంగళ భవమతే | 56 |
| అభిమానము | 32 | వందనమిదే | 57 |
| ఎవరి వాడవని | 32 | అమ్మతా ఒక మాట | 57 |
| ఇతరుల నమ్మేది | 33 | ఆనందం బ్రహ్మానందం | 59 |
| నాటికైన | 34 | గురుదేవ | 63 |
| తగునా ననునీడ | 34 | అకారాది | 66 |
| విరహమెట్టుల | 34 | మాపదీప | 67 |
| ఏ రీతి సేవింతురా | 35 | స్నాన మవధారయ | 67 |
| లాలి లలితానంద | 35 | ఆరగింపరావా | 68 |
| శుభ హారతి | 36 | వేంచేయవయ్యా | 68 |
| జయ మంగళం | 36 | జ్ఞాన వైరాగ్యము | 69 |
| ఆనంద నీరాజనం | 37 | దేవాదిదేవా | 70 |
| లాలి శివకామేశ్వరీ | 38 | నీ దివ్యపాద | 70 |
| కరుణాగుణ నిలయా | 39 | ఆచమనీయం | 70 |
| దారి తెలియని | 39 | కాత్యాయనీ నందనా | 71 |
| సరసుడవని | 41 | గంధమ్మలదెదనయ్యా | 71 |
| భజశ్రీ లలితానంద | 41 | తాంబూల మిదిగో | 71 |
| అరుదుగ దొరికెను | 43 | గంధ సింధుర గమనా | 72 |
| ఎందుకు నీవు | 43 | అంతులేని దక్షిణాన | 73 |
| హరేరామ | 44 | రమ్మని పిలిచే | 78 |
| పరమ దయాభరణా | 44 | స్వామీ నా మనవి | 78 |
| పాలింప వేగరావా | 45 | ఎంతని దండింతురా | 79 |
| నీ మనసు | 46 | జగదేక పావనీ | 80 |
| వేద వేదాంత | 46 | తల్లీ సుమశర | 80 |
| శరణయ్య | 49 | నోరు తెరచి చూపరా | 80 |
| స్మరయామి | 50 | మంగళం యదు | 81 |
| జేజే లలితానంద | 50 | రాధా మాధవం | 81 |
| మేలుకో శ్రీవల్లీ | 51 | | |

## 1. రాగం-నాట : తాళం-ఆది

ప॥ గణ నాయకం భావయ-హే, మానస
గణ నాయకం భావయ
సనకాది ముని పూజితం-అప్రమేయం ॥గణ॥

అ.ప॥ ప్రణవ స్వరూపం-పాపప్రణాశం
పశుపతి తనయం-ప్రథమ పూజితం ॥గణ॥

చ॥ కరుణా శీలం-కాంచన చేలం
కమనీయకర, వి-రాజిత ఫాలం
మూషక వాహం-మోదక హస్తం
శేషధరం, శై-వాబ్ధి చంద్రం

దు॥ పశుమల నిలయం-భవం, వర
సిద్ధి వినాయకం-స్వయం భువం
అపరిమితా నందకరం, లంబోదరం
గోపాల దాస్యార్చితం ॥గణ॥

## 2. రాగం-నటభైరవి : తాళం-ఆది

ప॥ ఇందిరా రమణ-గోవిందా, దివ్య
సుందర చరణారవిందా-ముకుందా ॥ఇంది॥

అ.ప॥ నంద నందన-బృందావన (నంద............)
గో గోపబృంద-హృదయానంద కంద ॥ఇంది॥

చ॥ సరస మురళీ గానలోల-మోహనబాల
రాధికా మనోనుకూల-(సరస............)
కరుణా లవాల-నిన్నే వే (పా)డితిని చాల
(త్రిశ్ర) పశుమలేశదాసుడ, గో-పాలుడ నినువేడినాడ ॥ఇంది॥

## 3. రాగం-కర్నాటక సారంగ : తాళం-ఆది

ప॥ తిరుపతి వెంకట రమణ-మా
సంకటముల బాపు-కరుణా భరణ ॥తిరు॥

అ.ప॥ సరసిజ నాభ-శ్యామల తనుశోభ
శ్రీ రమా రమణీ-మనోరమణ ॥తిరు॥

చ॥ ఇరు కరముల-శంఖ చక్రములు, వే
రిరు కరముల వర-దాభయ ముద్రలు
ఉరమున ఇందిరా-భూరమణులు
కరుణా రసపూ-రములు నేత్రములు

దు॥ పరమ పురుష ము-కుంద మాధవ
గోవింద, గో-పాల కేశవ
వరదుడైన పశుమలేశ దాసుడ
గోపాలుడ, కొలువు గోరినాడను ॥తిరు॥

## 4. రాగం-గౌళ : తాళం-త్రిపుట

ప॥ రామ రామ శ్రీ రామ-దశరథ
రామ మామవ.... .... .... ॥రామ॥

అ.ప॥ రామ రవికుల సోమ రాఘవ
రామ పట్టాభి రామ రామ ॥రామ॥

చ॥ మీన కమఠ కిటీంద్ర నరహరి
వామన-త్రివిక్రమ
రేణుకారామ సీతారామ-బల
రామబుద్ధ కల్కి

దు॥ దుష్ట శిక్ష శిష్ట రక్షణం
దయా భరణ భవాబ్ధితరణం
పశుమలాధీశ శరవణ
భవదాస గోపాల నుత చరణం ॥రామ॥

## 5. రాగం-సరస్వతి : తాళం-ఆది

ప॥ హిమగిరి తనయే-కరుణా నిలయే
విమల సుగుణాలయే-పరావరాలయే ॥హిమ॥

అ.ప॥ కామ జనక సహోదరీ - సర్వ
మంగళ జయ జయ-మంగళ మోస్తుతే ॥హిమ॥

చ॥ శ్యామల కోమల రుచిరాంగి-యోగి హృ
త్కమల మధుపాన-మత్తభృంగి
కామసుందరీ - కళ్యాణి
సోమశేఖరుని రాణి - వీణాపాణి ॥హిమ॥

చ॥ మశకీకృత మహి - షాసుర శుభకరి
దశముద్రారాధ్య - రాజ రాజేశ్వరి
పశుపతి మనోన్మణి - పావనీ
పశుమ లేశ జననీ - గోపాల దాసపోషణి ॥హిమ॥

## 6. రాగం-చక్రవాకం/సౌరాష్ట్ర : తాళం-ఆది

ప॥ ఓ జగదీశ్వరి - ఓంకార రూపిణి
అనాథ రక్షణివే - మా యమ్మా ॥ఓ॥

అ.ప॥ పంకజ లోచని - పాపవిమోచని
శంకరి, లోక వ - శంకరి, మహేశ్వరి
అనాథ రక్షణివే - మాయమ్మా ॥ఓ॥

చ॥ నాదసహితే, శివే - బేధరహితే, భవే
వేదవిహితే, మాతే-మాయమ్మా
శ్రీ దాయినీ దుర్గే - శ్రిత పోషణి, భర్గే
కాపాడవే మము - గోపాల దాసేశ్వరి
అనాథ రక్షణివే - మాయమ్మా ॥ఓ॥

## 7. రాగం-తిలకామోద్ : తాళం-త్రిశ్ర

ప॥ సాధు పోషణా - సర్వ భూత సంభావన ॥సా॥

అ.ప॥ దుర్భర దారిద్ర్య హరణ - భవదావానల శోషణ
సంతత సంతాన దాన-చింతయామి సదానంద ॥సా॥

చ॥ అరు మొగంబుల జేడ
నెమలి నెక్కు వన్నెకాడ
సురసేనల నడువు ప్రోడ
వరదానము వేడినాడ

దు॥ పళుమలపై యున్నవాడ
వల్లివలచు వన్నెకాడ
దాసుడ, గోపాలుడ, నీ
దారిగాచి యున్నవాడ ॥సా॥

## 8. రాగం-ఆనంద భైరవి : తాళం-ఆది

ప॥ కార్తికేయా - కరుణా హృదయా
కరుణను - బ్రోవుమయా ॥కార్తి॥

అ.ప॥ ఆర్తిహరణా, భువ - నావన, పావన
శూరాసుర, సం - హార, వేదసార ॥కార్తి॥

చ॥ హిమాచల తనయ తనయా - వీతిసయా
కమనీయ సుందర - కార్తికేయ
చరాచర రూప - పరాపర భూప
వరాజ్ఞ్మ ఖమేల - వరాలొసగవేల

దు॥ నిన్ను మించి ప్రభువు లేడటంటిని
సన్నుతించ నేను చాలనంటిని
పళుమ లాద్రియందు నిన్ను గంటిని
దాస గోప గేయము వినుమంటిని ॥కార్తి॥

## 9. రాగం-హంసధ్వని : తాళం-రూపకం

ప॥ దేవాది దేవా-మహానుభావా
గతమోహాది గుణజాల-నతజనోద్ధరణ శీల ॥దే॥

అ.ప॥ శేషావతారా, అ-శేష జీవ సంచార
సంగీత కళా వినోద-సురనాధార్చితపాద

దు॥ శంకర లోక వశంకర-భక్తలోక క్షేమంకర
తారక ప్రముఖాది వైరి-దానవ కుల నాశంకర ॥దే॥

చ॥ బల్లిదులను పొగరడంచి-వల్లి మనమును హరించి
కలి తాపములను భరించి-కాపాడవె కనికరించి

దు॥ పశుమలవాసా, పావన-గంగోద్భూత విశేషా
పాలిత గోపాలదాస-పరమాద్భుతకర విశేష ॥దే॥

## 10. రాగం-మోహన : తాళం-ఆది

ప॥ హర హర మహాదేవ శంభో
పరిపాలయమాం-మహానుభావ ॥హర॥

అ.ప॥ హరహర శంకర-గిరిజా రమణా
పురహర విషధర-నాగా భరణా ॥హర॥

చ॥ గంగాధర, గజ-చర్మాంబరధర
మంగళకర, మహ-నీయ విహారా
నందివాహ, నట-రాజ సువేషా
పశుమల గుహదాస-గోపాల సుపోషా ॥హర॥

## 11. రాగం - భవాభరణం | మాండ్ | హంసానంది. : తాళం-ఆది

ప॥ జయ జయ వెంకట రమణ
జయ జయ యోగీంద్ర-వందిత చరణ ॥జయ॥

అ.ప॥ జయ జయ పద్మావతీ-మనో రమణ
జయ జయ భవవారిధి-సంతరణ ॥జయ॥

చ॥ నారదాది సుర మౌని వరులు
బలి ప్రహ్లాదాది రాక్షస వరులు
రుక్మాంగద భీష్మాది నరవరులు
కరివరదా! నిను గొల్చి తరించిరి

చ॥ అసదృశము, అతిలోక మోహనము
అపార కరుణామయ రూపము
పశుమలేశ దాసుడ, గోపాలుడ
మీ పదముల నాశ్రయించినాడను ॥జయ॥

## 12. రాగం - శ్యామ : తాళం-ఆది

ప॥ వల్లీ మనో నాథం-భజేహం ॥వల్లీ॥

అ.ప॥ కలి కల్మష విదూరం-కమనీయ సుందరం
భక్తజన మందారం-భవ్యముని బృందానందం ॥వల్లీ॥

చ॥ కరుణా సారం-కార్తికేయం
ఆర్తజన, సం-రక్షణ భారం
వర లలితానంద-నందితాకారం
లాలిత గోపాలదాసం-పశుమలేశం ॥వల్లీ॥

## 13. రాగం-శ్రీరాగం : తాళం-ఆది

ప॥ పశుపతి తనయా-శుభోదయా
కలిత దయా హృదయా-మాం కృపయా ॥పశు॥

అ.ప॥ ఏహి, తవ పద భక్తిం దేహిమే
పాహి, భవభయ-హర కృపాహి హే ॥పశు॥

చ॥ కలితో నరులతిపాపులు-అల్పజీవులు
అజ్ఞానులు, అతి-దుష్కర్ములు, గని
శూలివై, దయా-శాలివై, వల్లీ
లోలుడవై, బాల-సుబ్రహ్మణ్యుడవై

దు॥ పరశివునకు జ్ఞాన మిచ్చినాడవు
అరుణగిరికి మోక్షమిచ్చినాడవు
స్థిరత పశుమలాద్రి నిలచినాడవు
కరుణఁ దాన గోపాలు నేలినాడవు ॥పశు॥

## 14. రాగం-మోహన : తాళం-ఆది

ప॥ వేణుగోపాల - రాధికాలోల
కరి వరదా - కరుణాలవాల ॥వేణు॥

అ.ప॥ భవ్యగుణజాల - భక్తావనశీల
నారదాదిముని - వందిత పదజాల ॥వేణు॥

చ॥ నందనందన, భక్తచందన, వనజ భవా
ద్యమర వందన, గోపీ జనరంజన
శ్రితజన పరిపాల - తాళగిరిఫాల
పశుమల గుహదాస - గోపాలార్చిత, బాల ॥వేణు॥

## 15. రాగం-కల్యాణి ; తాళం-ఆది

ప॥ శంకరా మహాదేవ-సాంబసదాశివ, శంభో ॥శం॥

అ.ప॥ కంబుకంధరా, దిగంబరా-చంద్రశేఖరా,శంభో ॥శం॥

చ॥ హైమవతీ రమణా-భవతరణా
శశిభూషణా-నాగాభరణా

దు॥ కామదహన, సురకామ, భక్తజన
క్షేమ, అమర సార్వభౌమ
పావన గుణ భరితా-పతితపావన, సుచరితా
పశుమలేశ కార్తికేయ దాసుడ
గోపాలుడ నిన్ను వేడినాడను ॥శం॥

## 16. రాగం-నాటకురంజి : తాళం-ఆది

ప॥ జయ జయ జయ సుకుమార ధీరా
జయ జయ రణధీరా-కుమారా ॥జయ॥

అ.ప॥ జయ శిఖివాహా-జయ కుక్కుటకేత
జయ శక్తిధరా-దేవసేనాపతే ॥జయ॥

చ॥ జయ జయ శూరా-జయ శూరహరా
జయ జయ వేలధరా-కుమారా
జయ జయ మారా-సుందరాకారా
జయ దేవసేనా వల్లీ మానసచోరా

దు॥ జయ జయ షణ్ముఖ-జయ శ్రీస్కంధ
జయ జయ పాలిత-లోక బృంద
పశుపతి హృదయానంద కంద
పశుమలేంద్ర గోపాల వంద్య ॥జయ॥

## 17. రాగం-ఆనందభైరవి : తాళం-ఆది

ప॥ స్కంధం భజరే
శరదిందు విజితష-ణ్ముఖ విరాజిత ॥స్కం॥

అ.ప॥ ఇందుశేఖర నగేంద్ర తనయ, ఆ
నంద ఫలద - యో, గీంద్ర వినుత, శివ ॥స్కం॥

చ॥ సాగర గభీర - పావనవిచార
వేద విహిత ముని - హృదయ సంచార
సారతర, శుభా - కార, భవ్యగుణ
సార, భక్త భవ - సాగరోత్తార ॥స్కం॥

చ॥ వీర, సంగరధీర, సంగవిదూర
మంగళ కర చరితా - అరి
వీర, తారకాది ప్రముఖ వైరి-వి
దార, శూర, జంభారి వినుత - శివ ॥స్కం॥

చ॥ వల్లీ హృదయానందకరా
లలితానంద సువేషధరా
పశుమలేశ, పశుపతీశ సుత, గో
పాలదాస, మానస సంతోష ॥స్కం॥

## 18. రాగం—అభేరి : తాళం-ఆది

ప॥ కారు బారులు సేయ న్యాయమా - నిన్ను
నోరార కీర్తించుటే నేరమా-నాపై (స్వామీ) ॥కారు॥

అ.ప॥ తేవతేవకు మోము - చూపక యున్నావు
కోపమా, సంతాప _ మాపగ తరమా ॥కారు॥

చ॥ అన్నపై అలిగితి వంటినా, కన్న
తండ్రినే శాసించితి వంటినా
అసదృశ కరుణా భరణా - ఓ యతివేష
పశుమలవాస - గోపాలదానపోష ॥కారు॥

## 19. రాగం-సామ : తాళం-ఆది

ప॥ నీవున్నావని-నిన్ను నమ్మితినని
భారము నీదేనని
మదినెంచి నిదురించితిని ॥నీ॥

అ.ప॥ శరణాగ రక్షక బిరుదాంక
శరవణభవ, శ్రీ-వల్లీనాయక ॥నీ॥

చ॥ దినదినమును- నీ, దివ్యరూపము
కనుగొనగా, మదిలో-తపియించెను
ఇది తగునా, దయ-తప్పెనా భారి
మనితోచెనా-కరుణా పాత్రుడనుగానా

దు॥ పతిత జనోద్ధరణా, ప్రణతార్తి
హరణా, కృపావనా, పావనా
పటుతర మోహాబ్ధి నను విడతువా
పశుమలేశ గోపాల దాసపోషక ॥నీ॥

## 20. రాగం-హిందోళం : తాళం-ఆది

ప॥ యోచన చేసెదవా-నమ్మితి
మోనము చేసెదవా-స్వామి ॥యో॥

అ.ప॥ తోచదా, సూచన రాదా- నన్ను
మరచెదవా,యిది తగునా
ప్రణతార్తి హరుడవింక ॥యో॥

చ॥ జాలము చేసెదవా-భవ
జాలములో నుడిబడితి, చూచెదవా, యింకా (జాలము)
పశుమలవాన-గోపాల మానన హంన
సకల లోక పరిపాలనాంక
నను నేలరావు-నీవింక ॥యో॥

## 21. రాగం-సింహేంద్రమధ్యమ : తాళం-ఆది

ప॥ ఎంతటి ధన్యుడనో, నే-నెంతటి పుణ్యుడనో
అంతకాంతకు రాణి-చెంతకొలువైనుంటినే ॥నెం॥

అ ప॥ పతితపావని శ్యామలా-అమలా
మునిజన హృదయ మణిమాల-ముక్తిమూల ॥ఎం॥

చ॥ తనియెల పురవాసినీ-అంబా
మనవి వినుము, అఖి-లాండేశ్వరి జననీ
తనియెల పురవాసినీ ......
పశుమలేశుని తల్లి భక్త కల్పవల్లీ
కైలాసపతిరాణి-గోపాలదాస పోషణి ॥ఎం॥

## 22. రాగం-ఖమాస్ : తాళం-రూపకం

ప॥ దేవసేనా మనోహరా-మునిమనోహరా ॥దే॥

అ.ప॥ వేదవేదాంతసార-బేధ రహిత సంచార
నిజ దానమందార-నిత్యానంద విచార ॥దే॥

చ॥ అణిమాది సుగుణ నిదాన
జ్ఞాన యోగ సంధాన
దినకరకోటి సమాన సుప్రకాశ
కలికలిత దురితశోష
లలితానందేంద్రవేష
పశుమల భూధర నివాస
పాలిత గోపాలదాస ॥దే॥

## 23. రాగం-మోహన : తాళం-ఆట

ప॥ సింగరాద్రి హనుమంత-దివ్య
శృంగారవంత-ఓ భగవంత ॥సిం॥

అ.ప॥ అంగజాంతకుని యవతార మూర్తివి దివ్య
మంగళమూర్తి నా-మనవి చేకొనుమయ్య ॥సిం॥

చ॥ శరణు ప్రసన్నాంజనేయ, నీ
చరణములే కొల్తునో-వేదకాయ
పరమపావన నీదు-పావన నామము
పలుమారు భక్తితో-భజన చేసెదనయ్య ॥సిం॥

చ॥ ప్రహ్లాదవరదుని స్థానము-పాప
హారిణి భవనాశి తీరము
దాపు చేరినవారి-దోసములనుత్రోల
ప్రాపుగవెలసిన-నిన్ను ప్రస్తుతిజేతు ॥సిం॥

చ॥ పశుమలేశుడు సుబ్రహ్మణ్యుడు-ప్రేమ
వాసిగాంచిన-మంచిదేవుడు
మన్నించుదాసుడ-గోపాలుడు నిన్ను
చూచినాడను నీపై-యాశగొన్నానయ్య ॥సిం॥

## 24 రాగం-పంతువరాళి : తాళం-రూపకం

ప॥ మర్మమేమయా-ఓ
ధర్మదేవ-కార్తికేయ ॥మర్మ॥

అ.ప॥ ధర్మార్థ కామమోక్ష-కర్మాదియోగ శిక్ష
బ్రహ్మాదుల కెరుగరాని-మర్మమెరుగు సుబ్రహ్మణ్య
॥మర్మ॥

చ॥ ఆడి తప్పనౌనా
పాడి తప్పనడువనౌనా
వేడికోలు భంగపరచి-గేలిసేయనౌనా ॥మర్మ॥

చ॥ ఆశ గొలుపనౌనా-ని
రాశచేయ నీతియౌనా
దాసజనుల దీనపరచి-మోసగించనౌనా ॥మర్మ॥

చ॥ పశుమలేశుడౌనా-ప్రణ
తార్తిహరుడు యితడౌనా
గోపాలదాసుని చేయి-పట్టి విడువనౌనా ॥మర్మ॥

## 25. రాగం-షణ్ముఖప్రియ : తాళం-ఆది

ప॥ పరాఙ్ముఖమేమయా-ఇంత
నిరాదరణమేలయ్యా మురుగయ్యా ॥పరా॥

అ ప॥ చరాచరాత్మడవే-ఇటు చేసితే
ధరఁ ననుగాచు వార లెవరింక ॥పరా॥

చ॥ నమ్మి చెడిరటయ్యా (నిన్ను)
నగుబాటు సేయ-న్యాయమేనటయ్యా
అశరణ శరణ-సుందర చరణ
పశుమల విహరణ-గోపాల దాసావన ॥పరా॥

## 26. రాగం-మోహన : తాళం-ఆది

ప॥ శ్రీ రాజరాజేశ్వరీ-మాం పాహి జగదీశ్వరీ ॥శ్రీ॥

అ.ప॥ నందనందన సోదరీ-పరానంద
సంధాయినీ నిజభక్తలోక సంతతానపాయిని ॥శ్రీ॥

చ॥ రాజిత శుభగుణ జాలే-బాలే
రాజ కళా-శు,శోభిత ఫాలే
కుంధర మండిత-కపాల మాలే
సుందర తాండవ-మృదువద జాలే

దు॥ మహిషాసుర మదాపహారిణి
కులసంకేత పాలిని-కౌళిని
శ్యామలే సదా సుమంగళే-సదా
శివ కుటుంబిని-మహాకాళి ॥శ్రీ॥

చ॥ శ్రీదాయినీ, సంధ్యారూపిణి-భవ
సంహారిణీ, లోక దారిద్ర్య హారిణి
శక్తిత్రయ మూలరూపిణి శక్తి
కూటైక ధారిణి-సువాసిని

దు॥ పద్మాలయ పద్మినీ పద్మ-భవ
కారిణీవారిణీ-సుహాసిని
చక్రేశ్వరి చక్రరాజ రూపిణి
చక్రాయుధ వైష్ణవి-మహాలక్ష్మి ॥శ్రీ॥

చ॥ వాణీ విద్యాదాయిని-పుస్తకపాణి
వీణా వాదనలోలిని-పల్లవపాణి
ప్రజ్ఞాన ఘనరూపిణి-విశ్వ
విజ్ఞానకారిణి-వేదచారిణి

దు॥ వాగీశ్వరి వాచకరీ శుభకరి
యోగీశ్వరీ మహాసరస్వతి
పావనీ పశుమలేశదాన-గో
పాలమానస వికాసిని ॥శ్రీ॥

## 27. రాగం-బిలహరి : తాళం-ఆది

ప॥ వంచన సేయకువే-ఓ మనసా ॥వం॥
కాంచి తరియించవే-ఓ మనసా ॥వం॥

అ.ప॥ పంచబాణుని పరిహ-సించు చక్కనివాడు
పంచవదనుని మించు-దివ్యతేజమువాడు

దు॥ సంచితాగామి ప్రారబ్దము-లధి
గమించి భవపాశముల ద్రుంచి
మించి కైవల్య పదవిని బొందించు
సంచిత సుబ్రహ్మణ్యాంకితు డీతడే ॥వం॥

చ॥ పరమ దయాకరుడు-వరచేలుడు
కరమున వరదాభయ ముద్రితుడు (భీ)
కరకుక్కుట కేతనుడు-కరుణాళుడు
వర వేలాయుధుడు-వరణీయుడు

దు॥ దరహసితమైన-వదనమ్ములారు
మరకత మయ మయూరమే తేరు
దాసుడైన గోపాలుని జేరు
పశుమలాఖ్య గిరీంద్ర-విహారుడీతడే ॥వం॥

## 28. రాగం-విజయనాగరి (అభోగి) : తాళం-రూపకం

ప॥ మనసు నిలుపజాలనయ్య-మంచిదా జూపవయ్య ॥మ॥

అ.ప॥ కామాదుల దాసుడనై-నీమము విడనాడితయ్య ॥మ॥

చ॥ ఇంద్రియముల బోధ-సు, ధీంద్రుల నిరసించు మేధ
జనన మరణముల బాధ-తాళలేని దుర్వేధ

దు॥ పశుమల వరధామా పావన శుభనామా
పాలిత గోపాలదాస-పరిభావిత సుత్రామా ॥మ॥

## 29. రాగం-అభేరి : తాళం-ఆది

ప॥ మరకత వల్లీ మనోహరా
శ్రీకర సుగుణ సాగరా ॥మర॥

అ.ప॥ కరుణా నిలయా-కార్తికేయా
సురభూసుర శరణా
తరుణ శివ, శరవణ భవ ॥మర॥

చ॥ పలుమరు నీ నామ-భజన చేసెదనయ్యా
చలమున నీ పాద సేవ చేసెదనయ్యా
ఇలలో ననుగావ-నీవె గతియని యంటి
గోపాలదాసుడరా-పశుమల వరదా, మురుగా ॥మర॥

## 30. రాగం-సింధుభైరవి : తాళం-ఆది

ప॥ దినమొక యుగమాయెరా-ఓ మురుగయ్య ॥దిన॥
దినకర తేజ, నీ-దరిశనమే లేక ॥దిన॥

అ.ప॥ కనక సన్నిభగాత్ర మునిజన నుతిపాత్ర
పశుపతి ప్రియపుత్రా-పరమ పవిత్ర, నా ॥దిన॥

చ॥ ఘోరసంసార-సాగరమందు భ్రమియించి
దరిగానకున్నానురా-ఓ మురుగయ్య
దరిగానకున్నానురా
తీరని భవబాధలను-దీర్ప నీకన్న
దిక్కెవ్వరున్నారురా
బాల సుబ్రహ్మణ్య-చాలయలసితినన్నా
పశుమలవాస-గోపాలదాసపోష ॥దిన॥

## 31. రాగం-బారువ : తాళం-మిశ్ర

ప॥ వల్లీ నాధుని సేవ-వదలక జేసిన
మళ్లీ జన్మము నీకు-రాబోదురా ॥మళ్లీ॥

చ॥ ఏటి యాలోచన-తోటి స్వాములలోన
మేటి, యితనికి సాటి-కనబోరురా
అంతటి సుంభుడు- అంతదయానిధి
ఎంతవెదకిన నీకు-దొరకదురా ॥వల్లీ॥

చ॥ సారములేని, సం-సార సుఖమును నమ్మి
సారమెరుగక మునిగి-పోయేవురా
శరవణభవ, షణ్ముఖా-గుహయని నీవు
అరలేక మొరలిడ దరిజేర్చురా ॥వల్లీ॥

చ॥ తెలికొండ స్వాముల-మలితనయుడుండగ
నేలవిడచిన సాము-నీకేలరా
పశుమల యందున-పరమాత్ముడున్నాడు
పాలు మాలక వేగ-పరుగెత్తరా ॥వల్లీ॥

చ॥ గిరిచుట్టు తిరిగి-గిరిజాపట్టికిని మ్రొక్కి
వరయోగి లలితా-నందుని జూడరా
మూఢ గోపాలుని-ముక్తునిగాజేయ
మూడు రూపాలతో-నున్నాడురా ॥వల్లీ॥

## 32. రాగం-శుద్ధ సావేరి : తాళం-ఆది

ప॥ నేరములే చేసితి-స్వామీ
నీమము బోనాడితి-స్వామీ ॥నేర॥

అ.ప॥ సారములేని సం-సార భారమున
వారము నీ పద-వనజముల మరచి ॥నేర॥

చ॥ మనసు దొక్కదారి-తనువు వేరేదారి
మాట మరియొక దారిగా-స్వామీ
మాట మరియొక దారిగా
మునుపుజేసిన కర్మ-ఫలమేమొ, నా
మనవి వినవు, నిన్నే-శరణువేడితిని

చ॥ మర్మములను దెలిపి ప్రా
కర్మములను దులిపి-నను
ధర్మపథము దప్పనీకు-పళుమల
ధర్మాసన, గోపాలుడ-నీదాసుడ ॥నేర॥

## 33. రాగం-కీరవాణి : తాళం-ఆది

ప॥ విన్నాను నీ దివ్య కథలు
జన్మ సాఫల్యముగ-నే
కన్నాను మన్నాను ॥వి॥

అ.ప॥ ఎన్నోనోములకు నర-జన్మమెత్తిన ఫలము
అన్నా ! పార్వతిగన్న చిన్నా !-ధన్యుడనైతిని ॥వి॥

చ॥ అలరితిని నీ ముద్దు-బాల్యకథలు, సొం
పలరారు వల్లీ-తిరుమణ గాథలు
అనదృశ శూర-దానవలోక సంహార
పళుమలవీర-గోపాల మానసచోర

## 34. రాగం-సావేరి : తాళం-ఆది

ప॥ నీ అనుగ్రహము లేకపోతే
ఆ నవగ్రహము లేమిసేయును ॥నీ॥

అ.ప॥ ఈ బృహస్పతినీ గృహములోగల
యా శతక్రతువు వెతలబడనేల ॥నీ॥

చ॥ రారా కడు సులభుడవని వి
న్నారా, చరణముల శరణొమ
న్నారా, నీ కీర్తినే పాడి
న్నారా, కరుణామృతము కురియ
వేరా, పరమపురుష పశుమలాద్రి-వి
హారా, గోపాలుధ నన్నుగావ రారా ॥నీ॥

## 35. రాగం-నటభైరవి : తాళం-ఆది

ప॥ తరముగాదురా-నం
సారమీదను నా-తరము గాదురా
తాళ జాలరా ఓ తారకారి రార ॥త॥

అ.ప॥ భక్తనుప్రియా ఓ-భుక్తిముక్తిదాత
వాసవార్చిత, నా-వంత దీర్చరార ॥త॥

చ॥ నీవే తల్లిదండ్రి-నీవె తోడునీడ
నీవే గతి యనుచు-నిన్నే నమ్మినార
దిక్కులేని నేనే-వెక్కసమైనానా
పశుమలేశ్వరా, గో-పాలదానపోష ॥త॥

## 36. రాగం-భైరవి : తాళం-త్రిపుట

ప॥ బిరాన నను బ్రోవ-తరలి వచ్చితివమ్మా
వరలక్ష్మి మాయమ్మా-ప్రణుతి గైకొమ్మా
వరలక్ష్మి మాయమ్మా ॥బి॥

చ॥ మధు కైటభ మర్దిని-మధుశాలిని
సుధాకర శేఖరి-హరి సోదరి

దు॥ సకల సంపత్కరి మహేశ్వరి
మహిత ప్రముఖారి సంహారిణి
పరమ యోగీంద్ర హృద్వాసిని
వరసదాశివ మనోంబుజ విహారిణి ॥బి॥

చ॥ మలయాచల-వాసిని, కలభాషిణి
కుంకుమాంకిత వర్ణిని-కపాలిని
పరమపావని, కరు-ణార్ద్ర విలోచని
పుండ్రేక్షు పాశాంకుశ-పుష్పధారిణి

దు॥ రాజరాజేశ్వరి, త్రిపుర సుందరి
వరాత్పరి, త్రిలోకేశ్వరి
పశుమలేశ్వర గురు గుహజనని, గో
పాల దాసార్చిత జగజ్జనని ॥బి॥

## 37. రాగం-ఖాగేశ్వరి : తాళం-ఆది

ప॥ కొమ్మరో, వాని-దినను తెలియక
మోనపోయితినే-వల్లీ ॥కొమ్మ॥

అ.ప॥ కమ్మని వాడని-కరుణాకరుడని
నమ్మితి కఠినాత్ముడని-తెలియలేనైతినే ॥కొమ్మ॥

చ॥ క్షణమెడమైతే చాలు-వేరే మంతనాలు
తెలిసెనులే, నూ-తన ప్రియాలు
ఆశతీరని హృదయాలు-మనను
కెందుకింత యారాటాలు
ఎటుల వేగింతునమ్మా దినాలు
వయ్యారముగ పకుములపై
నించితేనేమి-(వయ్యారముగ....)
చయ్యన గోపాలదాసునేలగ బంపవే ॥కొమ్మ॥

---

## 38. రాగం-బేహాగ్ : తాళం-రూపకం

ప॥ చేటిరో, యిదేటిమాట-నమ్మజాలను
సాటిలేని నాదుస్వామి-నన్ను ఎడబాయునే ॥చే॥

అ.ప॥ చేరదీసి మాటగలిపి-మరపురాని మమతజూపి
మర్యాదలేక యిటుల-మాయచేసి పోవునే ॥చే॥

చ॥ పరువములో-చెలువములో
గరువములో-సాటిలేదు
తనువు మనసులొకటిగాగ తిరుగలేదా నిన్నదాక
అక్కజముగ నింతలోనె-మక[illegible]డె ॥చే॥

చ॥ శశిముఖి వల్లి వరించు-[illegible]కాడటే
నలలిత లలితానంద-సు[illegible]
దోషియైన గోపాల-దా[illegible] కాపాడలేదా ॥చే॥

49745

---

## 39. రాగం-హంసానంది : తాళం-ఆది

ప॥ జయ జయ శంభో-కరుణాసింధో
జయ లోకైక విభో-హరహర ॥జయ॥

అ.ప॥ జయ జయ శంకర- అఘనాశంకర
జయ జయ ఉమా-రమణీ మనోహర ॥జయ॥

చ॥ సకలచరా (చరా)చర-మయుడవని గదా
ప్రకటించెను శృతులు-భక్తవరదా
సకల పాప శర్మదయా-నర్మదా
గర్భంబున నుండుటేమి యరుదా

దు॥ శశిశేఖర, విషధర, పరమేశ్వర
పశుపతి, భక్తబాణ పూజిత
పశుమలేశ, కార్తికేయ దాసుడ
గోపాలుడ, కొలువు గోరినాడను ॥జయ॥

---

## 40. రాగం-సురటి : తాళం-ఆది

ప॥ ఏమి కారణము-చాలా
నమ్మిన దాసులకే-శోధనము ॥ఏమి॥

అ.ప॥ ప్రేమ ధనమా-పెన్నిధానమా
భక్తినిదానమా-ముక్తి మూలమా ॥ఏమి॥

చ॥ వేదమయము నీ-దివ్యకాయము
వేదమార్గ చో-దకము నీ పదము
వేదవిహితవే-దాంత సుభాషణ
సాధకజన సం-దేహ నివారణ

దు॥ పావన పశుమల పరంధామ, శుభ
నామ కార్తికేయ, కీర్తి కామ
పావక పాకారి ప్రముఖ సురముని
భావక, గోపాలదాస పోషక ॥ఏమి॥

---

## 41. రాగం-కానడ : తాళం-ఆది

ప॥ దొరకునా నీ వంటి దొర నాకు
దొరకునా నీ నామ సుధారస పానము ॥దొ॥

అ.ప॥ హరి హర బ్రహ్మేంద్రాది సురలకే
ఎరుగరాని నీ దివ్యతత్వామృతము ॥దొ॥

చ॥ వింటినా అద్భుతమౌ మీ కథలు
కంటినా మీరు నిలచిన తావులు
ఉంటినా మీ దానగోష్ఠిలో
వెంటబడి మిమ్మే కొలిచితినా

దు॥ కామాదుల జయించగల్గితినా
నీమంబుల ననుసరించగలనా
పశుమల గిరివాస ఈశ పూరకే
ఆశపడెద గోపాలదాసుడ, నాకు ॥దొ॥

## 42. రాగం-కాంభోజి : తాళం-ఆది

ప॥ ముచ్చటకై భక్తవేషమువేసి
మురిసితే ముక్తుడౌనా-ఎపుడైనా ॥ము॥

అ ప॥ కచ్చడము గట్టిగా బిగియించితే
అచ్చమైన బ్రహ్మచారియౌనా ॥ము॥

చ॥ ధన ధాన్యములు దండిగా చేర్చితేనేమి
ఘనముగా మేడలు కట్టితేనేమి
వేదశాస్త్రములు వల్లించితేనేమి
వేదాంతపు చర్చలు చేసితేనేమి

దు॥ ధనమదము నహంకార మమకార
ములను పోద్రోలి భక్తి వినతుడై
పశుమలగిరి కార్తికేయు పదముల
కొలువక గోపాలునివలె-యూరక ॥ము॥

## 43. రాగం-శహన : తాళం-రూపకం

ప॥ క్షమాగుణ సుశోభితా-క్షమించి కావరారా
పరాకేలరా, పరా-వరాలయా పరాత్పరా ॥క్ష॥

అ.ప॥ అర్థులైన మునిపత్నులు-భర్తృశాప భీతినొంద
ఆర్తిదీర్చి కాపాడవె-కార్తికేయ, కరుణాలయ ॥క్ష॥

చ। అరుణగిరిని గాచినావు-పట్టినత్తరు నేలినావు
రాజసభను భంగపడగ-రామలింగని బ్రోచినావు ॥క్ష॥

చ॥ పాపజాతివాడను, యే-ప్రాపు లేక యున్నాడను
(నీ)దాపుజూపి బ్రోవవయ్య దాక్షాయణి కన్నయ్య
॥క్ష॥

చ॥ పశుమలగిరి స్థిరనివాస-ప్రణవాకార విభాస
గోపాలదాసుడ నా-దోసమెంచకయ్య ఈశ ॥క్ష॥

---

## 44. రాగం-తోడి : తాళం-ఆది

ప॥ ఎవ్వరీ కలిలోన-నమ్మిన వారలు
వెయ్యిదారుల నరులలో-ఓ స్వామి ॥ఎ॥

అ ప॥ మచ్చిక కలనాడు-ఇచ్చకములనాడి
హెచ్చులకేగు-వారిలో-ఓ స్వామి ॥ఎ॥

చ॥ వెలయాలి మాయలో బడిన
యిల్లాలు రుచియించేనా
చాలా రోగి కెపుడైనా
పాలు హితవయ్యేనా
నీమరహితులు కామ, దాసులేనాటికైనా
క్షేమమైన మార్గము-పొందగందురా

చ॥ పశుమల గిరివాస, ఈశ, నీ నిజ
దాసులైన వారలకే యెరుక
పాపరతుడు దాసవేషియగు
గోపాలదాసుడెన్నడైన యెరిగేనా ॥ఎ॥

---

## 45. రాగం-తోడి : తాళం-ఆది

ప॥ అంతట నీవై యుండగ
చింత ఎందులకు-జీవులకు ॥అం॥

అ.ప॥ వింతగా జీవాంతర్జ్యోతివై
ముందు వెనుక-సుబ్రహ్మణ్యుడవై ॥అం॥

చ॥ పళమలం, వారణాసి, తిరుమలం,
వరనర్మద, ప్రయాగాది తీర్థముల
వేడుకగా వాడరేవు, వనములోన
వరదుడవై, గోపాలదాసు చెంతనే ॥అం॥

## 46. రాగం-దర్బారు : తాళం-ఆది

ప॥ గంగా యమునా-అ సరస్వతి
సంగమ స్నానము-పావనము ॥గం॥

అ.ప॥ కోటి తీర్థములు-కలిసే యా ధను
ష్కోటిలో స్నానము-పావనము ॥గం॥

చ॥ కలిలో జనియించినందుకు
కలకాలము పాపములే జేసి
సిలుగుల గాంచి-యలమటించి
పలుతావుల-పరువెత్తగానేల

దు॥ చేరువ పళమల, ఆపైన గుహుడు, లలి
తానంద గురుడనే త్రిపుటి
పాపహరము సర్వార్థ దాయకము
గోపాలదాసుడెరిగి చాటుచున్నాడు ॥గం॥

## 47. రాగం-సారంగ : తాళం-అట

ప॥ నిన్నుగాంచు భాగ్యము-కల్గిన దినము
ముక్కికి సోపానము-కరము ముదావహము ॥ని॥

అ.ప॥ నన్ను కాంగ నీదు-దివ్యసన్నిధి నిలచి
నిన్నుగొల్చు భాగ్యము-పరబ్రహ్మానందము ॥ని॥

చ॥ పతిత పావనము-నీ పాద యుగళము
గతిహీనులకు సులభమౌ ఆశ్రయము
పరమార్థము-పావన నామస్మరణము
చరితార్థము నీ దాసులతో జీవనము

దు॥ అనదృశమ్మగు నీదు మహిమలు
నారద కుంభజులు పొగడగ
పశుమలేశ్వరుడైన గుహ, గో
పాలదాసుండు కవ తేరగ ॥ని॥

## 48. రాగం—జంఝూటి : తాళం—ఆది

ప॥ ఇంత బిరుసుగల-దొరవని తెలియక
చెంత జేరితిరా-స్వామీ, నీవు ॥ఇం॥

అ.ప॥ ఎంతో వేడిన నీకు-నుంతైన దయరాదు
స్వాంతము పాషాణమా-వల్లీకాంత ॥ఇం॥

చ॥ మన్నిక కలిగిన దొర కొడుకులలో
ఎన్నికైన స్వామి-వనుచు నమ్మితి
చిన్నియన్న నేర-మెన్న దొర పాడియె
పశుమలవాస-గోపాలుడ, దీనుడ ॥ఇం॥

## 49. రాగం—హిందోళ వసంత : తాళం—ఆది

ప॥ ఏకాకి నైతినిరా—దేవా నేను
ఏకాకి నైతినిరా—ఓ
దండపాణినా దండ నీవుండ ॥ఏ॥

అ.ప॥ పలువిధముల నేను—పలవించితినిగాని
అజవినుత నీదు—నిజమివ్వుడే గంటి ॥ఏ॥

చ॥ పాపిని బల—హీనుడ రిక్తుడ
భవనాశిని కాశి-నెటుల సేవించితి
పశుమలవాస—గోపాలదాస పోష
పాయని సాన్నిధ్యమా—నా పుణ్యమా ॥ఏ॥

## 50. రాగం-శ్యామ : తాళం-ఆది

ప॥ స్వామి వెడలే వైభవము
కనులకు సార్థకము-స్కంధ ॥స్వా॥

అ.ప॥ భూమిజనుల-కామితములిచ్చిబ్రోవ
భామినులు వల్లీ-దేవసేన యుతుడై ॥స్వా॥

చ॥ ఇరుగడలను చా-మరముల వీవగ
గీత వాద్యముల-బోరు చెలంగగ
వేద పాఠముల-విప్రులు పాడగ
భక్తజనంబులు-బలిసి గొలువగ
ప్రణవమందిరమందు-ప్రణతార్తిహరుడై
పళమలేశ్వరుడు-గోపాలదాసార్చితుడై ॥స్వా॥

## 51. రాగం-రంజని : తాళం-ఆది

ప॥ అపరాధ శతానిమే-క్షమ్యతాం ప్రభో ॥అ॥

అ ప॥ త్వరయా మాం-పరిపాలయ
కృపాలయ-కార్తికేయ ॥అ॥

చ॥ ఏ నేరము చేసితే-ఈ దేహము కలిగెనో
ఏ నేరము చేసితే సం-సార భారము కలిగెనో
వ్యాధియుతము కళేబరము
వృథాహారము సంసారము
వృథా జీవనము ఆయాసము
గదా-భరియింపజాల

దు॥ అశరణ శరణుడవయ్యా
శరణాబ్ధి నీవేనయ్యా
పళమలగిరి నిలయా
గోపాలుడ బ్రోవనయ్యా ॥అ॥

## 52. రాగం-ముఖారి : తాళం-త్రిశ్ర ఆది

ప॥ ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓం
ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓంశక్తి ఓం ॥ఓం॥

చ॥ బ్రాహ్మి మహేశ్వరి కౌమారి వైష్ణవి
వారాహి మహేంద్రికే
చాముండి మహాలక్ష్మి సర్వ-మంగళమూర్తి
ఓంశక్తి ఓంశక్తి ఓం ॥ఓం॥

చ॥ త్రైలోక్య మోహిని సర్వాశపూరణి
సర్వసంక్షోభిణి ఓం
సర్వసౌభాగ్య దాయకశక్తి సర్వార్థ
సాధికే ఓంశక్తి ఓం ॥ఓం॥

చ॥ సర్వరక్షకరి సర్వరోగహరి-సర్వసిద్ధిప్రదే ఓం
సర్వానందమయి శ్రీచక్రనగరి
మ, హారాజ్ఞి ఓంశక్తి ఓం ॥ఓం॥

చ॥ వకుమల గిరివాను, వరమ మంగళవేష
ప్రణతార్తహరుగొల్చిన
గోపాలదాసుని కరుణించి రక్షించు
ఓంశక్తి ఓంశక్తి ఓం ॥ఓం॥

## 53. రాగం-మాండ్ : తాళం-ఆది (త్రిశ్రగతి)

ప॥ శరణు శరణు శరణము-శ్రీశైలవల్లభా
శరణు శరణు భ్రమరాంబా-మనోవల్లభా ॥శ॥

అ.ప॥ శరణము గంగాధరా-జంగమ మహేశ్వరా
పురహర విషధర బుధవర-నాట్యశేఖరా
ఓ నాట్యశేఖరా ॥శ॥

చ॥ నందివాహ నగనివేశ నాగభూషణా
బృందారక వందితపద-భవవిదారణా
అశరణ శరణా-ఓ, ఆర్తజనావన
కృత్తివాస గగనకేశ-మంగళవేషా
ఓ మంగళవేషా ॥శ॥

చ॥ శంకర నగరాజ-తనూ, కామనోజా
పంకజభవ పంకజోదర-భావితతేజా
విఘ్నవినాయకా-విద్యాప్రదాయకా
విశ్వేశ్వర విశ్వరూప-ప్రళయకారకా
ఓ ప్రళయకారకా ॥శ॥

చ॥ బాల యలసియున్నాడను-నన్ను గావరా
జాలమేల రావయ్యా దేవదేవరా
కైవల్యదాతా కైలాసవాసా
కరుణానిలయా సదయా-పన్నగభూషా
ఓ పన్నగభూషా ॥శ॥

చ॥ నిన్ను నమ్మి యుంటిమయ్యా-నీలకంఠరా
నీవే గతి యంటిమయ్యా-రాజశేఖరా
శారద రుచిరాంగా-దయాంతరంగా
పశుమల గుహదాస-గో,పాల పోషకా
గోపాల పోషకా ॥శ॥

## 54. రాగం-హంస నాదం/కల్యాణ సారంగ : తాళం-ఆది

ప॥ సచ్చిత్తసాయీ - ప్రణనాంకశాయీ
మమ్మేలవోయీ - మా షిర్డి సాయీ ॥స॥

1. క్షీరాబ్ధి శాయీ - క్షిప్ర ప్రదాయీ
వటపత్ర శాయీ - మా షిర్డి సాయీ ॥స॥

2. సీతామాయీ - లక్ష్మణ బాయీ
రామచంద్ర రఘు - రాయీ సాయీ ॥స॥

3. మహిమా విభూతీ - మంగళ జ్యోతీ
మానవాకృతీ (ఓ) - మారుతి సాయీ ॥స॥

4. నీ దరిశనమే — కనులకు హాయీ
నీ దివ్యకథలే — చెవులకు హాయీ ॥న॥

5. నీ దివ్యమహిమ — వర్ణింప తరమా
కారుణ్యధామా — కల్యాణ నామా ॥న॥

6. నిను నమ్మినాను — నినుగొల్చినాను
శరణు శరణము దేవా - ఓ సాయిబాబా ॥న॥

7. పశుపతేశుని గొల్చి — ప్రతి కేటివాడ
గోపాలదాసుడ — నినువేడినాడ ॥న॥

## 55. శివనామ సంకీర్తనం

ప॥ ఓం నమశ్శివాయ-శివతరాయ
ఓం నమోభవాయ-భవహరాయ ॥ఓం॥

1. ఓం కార రూపాయ-యోగీంద్ర సేవితాయ
కైలాస నిలయాయ-కైవల్య దాయకాయ ॥ఓం॥

2. శంకరాయ శివలోక-శుభంకరాయ
పంకజభవ, పంకజో-దర భావితాయ ॥ఓం॥

3. శర్వాయ, సర్వజీవ కారణాయ
భర్గాయ, భవ్యాయ-భార్గవాయ ॥ఓం॥

4. చంద్రార్థశేఖరాయ-చిన్మయాయ
చంద్ర సూర్యలోచనాయ-త్రినయనాయ ॥ఓం॥

5. విశ్వేశ్వరాయ, విశ్వ-వందితాయ
శాశ్వదైశ్వర్యదాయ-శాశ్వతాయ ॥ఓం॥

6 కంబు కంధరాయ-త్రిపురాంతకాయ
అంబికార్ధ శరీరాయ త్ర్యంబకాయ ॥ఓం॥

7. నందివాహనాయ నటరాజాయ
నారదాది వందిత, ప-దాంబుజాయ ॥ఓం॥

8 నీల లోహితాయ-నిర్గుణాయ
నీలకంఠాయ, ని-రంజనాయ ॥ఓం॥

9. పార్వతీ రమణాయ-సుందరాయ
పరమాయ, వరార్ధదాయ-పావనాయ ॥ఓం॥

10. రుద్రాయ, భక్త చిద్ర వారణాయ
భద్రాయ, భక్తిముక్తి-దాయకాయ ||ఓం||

11. వేదవేద్యాయ, నాద-రూపాయా
వేదాంత గమ్యాయ, త్రి-విక్రమాయా ||ఓం||

12. అంగజాంతకాయ-అవ్యయాయ
గంగాజటాధరాయ-మంగళాయ ||ఓం||

13. ప్రమథ లోకనాయక గ-ణాధిపాయ
ప్రథమ పూజితాయ-విఘ్న, నాయకాయ ||ఓం||

14. భీమాయ, దక్షాధ్వర-నిర్జితాయ
ప్రళయ భైరవాయ వీర-భద్రాయ ||ఓం||

15. దేవసేనాధిప శ్రీ-షణ్ముఖాయ
కార్తికేయ రూపాయ-శ్రీ గుహాయ ||ఓం||

16. పశుపతేశ గోపాల-పోషకాయ
లలితానందాయ, లోక-నాయకాయ ||ఓం||

## 56. రాగం-ముఖారి : తాళం-రూపకం

ప|| చెడేదారి తెలిసి-బాగు
పడేదారి తెలియలేదు ||చెడే||

అ|| నరానరి యధోగతికి
బిరాన చేరుకొరకు ||చెడే||

చ|| కల్లలు కొల్లలుగ ఒలికి
ప్రల్లదములే బాసలాడి
యుల్లమదర దానుల-కడు
చిల్లతనమున తెగనాడి
శాంతి దాంతి ప్రియవాదము
త్యాగము సాధింపలేక
పశుమలేశు గొలిచిన-గో
పాలదాసుడను పేరున ||చెడే||

## 57. రాగం- : తాళం-ఆది

ప॥ అభిమానము వదిలితే-నీ
యభిమానము దొరకురా-దు
రభి మానము వదిలితే-నీ ॥అభి॥

అ ప॥ విభుదవై నకలంకామ సురభివై
భక్తవరదుడైన-కార్తికేయ ॥అభి॥

చ॥ దూషణ భూషణములు, సుఖదుః
ఖములు, మానావమానములు, జతలు
దోషరహితులైన నీ దాసులకు
సమములు, నిశ్శేషములు
శేషావతార, వళుమల విహారా
శూరాది దైత్య సంహారా
దాసావన బిరుదపాం
గోపాల దాసార్చనలోం ॥అభి॥

---

## 58. రాగం-శ్యామ : తాళం-ఆది

ప॥ ఎవరివాడవని యడిగితే-నే
నేమి తెలుపుదును స్వామి ॥ఎవ॥

అ.ప॥ చిరకాలము నమ్మియున్న
నీవేయిటు విడనాడితే ॥ఎవ॥

చ॥ నీ కథల కలరితిని
నీ రూపు వలచితిని
నీ దివ్య నామమే
నల్లుంలో పలికితని
దీనజన మందార
దాస మనోవిహార
వళుమల గిరి సంచార
గోపాలదాస పోష ॥ఎవ॥

---

## 59. రాగం-రీతిగౌళ : తాళం-ఆట

1. ఇతరుల నమ్మేదిలేదు-లలితా
నంద సద్గురునాజ్ఞ దాటేది లేదు
పతిత పావనుడు పర-మాత్ముడు వరదుడు
పరమ ధార్మికుడైన గురుదేవు వదిలేదిలేదు ॥ఇ॥

2. ఇతరుల గొలిచేదిలేదు-లలితా
నంద సద్గురు సేవ-మానేది లేదు
ధనము చూసి భ్రమసి-ఇచ్ఛకములకెగసి
తిన్నగ దరిచేర్చు-గురుదేవు వదిలేసి ॥ఇ॥

3. ఇతరుల యందు నాకేల-లలితా
నంద సద్గురు నండ-దండ యుండగను
అండ పిండాండ బ్రహ్మాం-డములను నిండి
సర్వజీవులగాచే-సర్వేశు వదిలేసి ॥ఇ॥

4. ఇతర గురువులు కోటియేల-లలితా
నంద సద్గురు సాటిలేదు యేవేళ
ఏటి యాశలు కోటి యుగములకైనను
సాటిలేనట్టి మా-గురుదేవు వదిలేసి ॥ఇ॥

5. ఇతర చుట్టాలు తంటాలు-లలితా
నంద సద్గురు మా-కన్నీ చుట్టాలు
మదము మత్సరము దురాశలు తెగకోసే
సదయుడైననాదు గురుదేవు వదిలేసి ॥ఇ॥

6. ఏమములేమని గొలిచినాడ-నేను
గోపాల దాసుడ, గురు తెరిగినాడ
లీలావతారుడు వల్లీ మనో,హరుడు
లలితానంద గురుడై నాలోనే యుండగ ॥ఇ॥

## 60. రాగం-ఖరహర ప్రియ : తాళం—చాపు

ప॥ నాటికైన కానుపింపవా-కరుణింపవా, ఏ ॥నా॥

అ.ప॥ శరవణోద్భవా నీ చరణములకు శరణంటిని ॥నా॥

చ॥ పిలచి పిలచి యలసినానురా-పలుమారు నీకై
వెదకి వెదకి సోలినానురా
ఎందుగలవో ఎటులుందువో
ఇందు సుందరాంగ-నీవే ॥నా॥

చ॥ కరుణానిధివనుచు వింటిరా-దీనావనాంక
బిరుదు చాల బల్కగంటిరా
ఇంత చలము యేలరా కామ
సింప నింక తాళరా ఏ ॥నా॥

చ॥ చిన్నచూపు చూడనేల్రా, స-ద్గురువు ప్రావు
కన్నవాడ జాలి జూపరా
పశుమల్లేశ్వరా- గో,పాలుడ నీవాడను, ఏ ॥నా॥

## 61. రాగం-అసావేరి : తాళం-ఆది

ప॥ తగునా ననుపీడ న్యాయమా
భువన రక్షక నేను భారమా, యిటు ॥త॥

అ.ప॥ దిక్కు నీవెయంటి-దీనుడ నేనంటి
మ్రొక్కుకొంటి, ము.క్కంటి తనయా
శరణంటి ॥త॥

చ॥ నీ హజారమునే-కాచుకొని యుంటి
నీదు కీర్తనలే-పాడుకొనుచుంటి
పశుమలవాస-గోపాలదాస పోష
పతిత జనోద్ధరణ-ప్రణతార్తిహరణ, యిది ॥త॥

## 62. రాగం-ఖరహరప్రియ : తాళం—ఆది

ప॥ విరహమెట్టుల నోర్తురా—ఓ
శరణభవ నే.శరణువేడినకావు ॥వి॥

అ.ప॥ పరమ పావననామ-వరమునిజన కామ
అసురఖండన భీమ—అమర సార్వభౌమ ॥వి॥

చ॥ జనకునకు తత్త్వ-మెనయఁజెప్పిన శాంతి
కనకాంగినైన యాట-విభుడవైన ప్రేమ
మనమోహనాకార-మాపై జూపవేర
పశుపతేశ్వర ఏరా-గోపాల నుతరార ॥వి॥

## 63. రాగం-కాంభోజి : తాళం-ఆది

ప॥ ఏ రీతి సేవింతురా-దేవా నిన్ను
ఏ రీతి సేవింతురా
వల్లినోముల పంట-గౌరి తనయుని జంట ॥ఏ॥

అ.ప॥ బాలుడవా, భామా-లోలుడవా, శూర
కాలుడివా, ఇంద్ర-జాలుడివా నిన్ను ॥ఏ॥

చ॥ తపమొనరింప లలితా-నందుడనుగాను
జపయజ్ఞ మొనరింప రా-ధాకృష్ణుడనుగాను
ఏ పాట కీర్తింప-రామలింగడగాను
గోపాలపోష, పశు-మలవాస, మునితోష ॥ఏ॥

## 64. రాగం-నవరోజు : తాళం-ఆట

ప॥ లాలి లలితానంద-ఆనందకంద
లాలి సద్గుణసాంద్ర-యతిలోకచంద్ర-లాలీ ॥లా॥

చ॥ కలినరుల పాపముల కడు పారద్రోలి
చాల యలసితివింక నిదుర బోవయ్యా-లాలీ ॥లా॥

చ॥ అలనాడు సురలు మొర-లిడగానె వేగ
చలముతో శూరా-సురుని జంపి బాగ
దేవసేనల నడిపి-తేజంబు మీర
దేవసేనను పెండ్లి-యాడిన కుమారా-లాలీ ॥లా॥

చ॥ పశుమల విహార సుకు-మార కడుధీర
పశుపతీశుని సుతుడ గోపాల నుతుడ
మా జన్మకడతేర మాయింట వెలసి
మమ్మేలు వల్లి హృ-దయచోర లాలి-లాలీ ॥లా॥

## 65. రాగం-అఠాణా : తాళం-ఆది

ప॥ శుభ హారతీ గొనవే
శ్రీలలితానంద, నందిత యోగి బృంద
జ్ఞానకంద లోకవంద్య,శ్రీ ॥శుభ॥

చ॥ వాదా-మా హృదయాబ్జ
మకరందమిది కావా, భక్తి
లేదా. భేదభావమింత లేదు-మీపద
దానకోటి చోసిలొగ్గియిడు ॥శుభ॥

చ॥ సిద్ధుడవై, అణిమాదులం బ్రసిద్ధుడవై
దీనావనాని బద్ధుడవై, సాటిలేని మేటి శుభము
లొసగిన, కోటి సూర్యతేజ నీకు యిదె ॥శుభ॥

చ॥ శంకరుడై, మాపాలం శుభంకరుడై
పాపులకు భయంకరుడై, పశుపతీశు
వరతనుండవని నిను-పరమప్రీతి చేసియిడు ॥శుభ॥

## 66. రాగం-భైరవి : తాళం-ఝంపె

ప॥ జయమంగళం నిత్య-శుభమంగళం
జయమంగళం మహో-త్సవ మంగళం

చ॥ మంగళం పార్వతీ-ప్రియనందనాయతే
మంగళం వల్లీ హృ-దాబ్జ నిలయే
మంగళం ప్రణతార్తి-హరణాయ శూలినే
మంగళం శ్రీకార్తి కేయాయతే ॥జ॥

చ॥ శూరాయ శూరాసు రహరాయ వరదాయ
వీరాయ విఘ్నేశ సోదరాయ
శాంతాయ శుభదాయ-శితికంఠ తనయాయ
షాణ్మాతురాయ,శ్రీ-షణ్ముఖాయ ॥జ॥

చ॥ జ్ఞానాయ జ్ఞానప్ర దాయ బ్రహ్మణ్యాయ
బ్రహ్మేశ విష్ణురూ-పాయ యమినే
ఫణిరాజ రూపాయ-భవ్యాయ భోగినే
శ్రీబాల సుబ్రహ్మ-ణ్యాయ గురవే ॥జ॥

చ॥ స్కంధాయ వేదప్ర-సంగాయ డింహాయ
ఇంద్రాది వంద్యాయ - సుందరాయ
భద్రాయ బర్హివా-హాయ భవనాశాయ
బుద్ధాయ బ్రాహ్మణ ప్రియకరాయ ॥జ॥

చ॥ దేవాదిదేవాయ-దేవసేనేశాయ
గోపాలదాస కృత-కీర్తనాయ
యతిలోకరాజ లలి తానంద రూపాయ
పశుమలేశాయ శ్రీ-పావనాయ ॥జ॥

## 67. రాగం-బేహాగ్ : తాళం-ఆది

ప॥ ఆనంద నీరాజనం-దేవా నీకు
ఆనంద నీరాజనం
అగణిత గుణగణ్య-శ్రీసుబ్రహ్మణ్య, నీ
కానంద నీరాజనం ॥ఆ॥

అ ప॥ చారు సుందరరూప-మారహరుని పావ
చేరి మమ్ముంబ్రోవ-ఆరు మొగములదేవ ॥ఆ॥

చ॥ గురు పాదముల బట్టితి-నేనిపుడు
సద్గురు పాదముల బట్టితి
అరిషడ్వర్గముల హరియించగలయట్టి
గురుపాదముల బట్టితి
గురుతెరిగి మనసు-కర్పూరంబుగా జేసి
స్థిరమైన భక్తి జ్యో-తినిగొల్పి నీకిడితి ॥ఆ॥

చ॥ దేవదేవా బ్రోవరా-మమువేగ
దేవదేవాబ్రోవరా
దేవసేనావల్లీ హృదయచోర రార
దేవదేవాబ్రోవరా
వాసిగ గోపాలదాస-హృదయ నివాస
దోసిలొగ్గితినీశ-పశుమలాద్రి నివాస ॥ఆ॥

## 68. రాగం-ఆనంద భైరవి : తాళం-చాపు

ప॥ లాలి శివకామేశ్వరీ - శ్రీదేవి-లాలి చిద్ఘన రూపిణీ
లాలి తనియెల వాసినీ-మమ్మేలు
త్రిపుర సుందరి భారతీ ॥లా॥

చ॥ బిందుమండల వాసినీ-పావనీ
ఇందుధర ప్రియ సుందరీ
వందారు జనవత్సలా వందనము
నందనందన సోదరీ ॥లా॥

చ॥ కలికల్మష వినాశినీ కామినీ-కామకోటి విలాసినీ
కార్యకారణ రూపిణీ శర్వాణి
కాత్యాయనీ మోహినీ ॥లా॥

చ॥ ఖండితా సురమండలీ-ఆఖండ
లాది వందిత సుందరీ
చండీ గణాధీశ్వరీ-శాంకరీ శ్రీరాజరాజేశ్వరీ ॥లా॥

చ॥ మలయా చలము నిలయము-నీతేజ
మలరించు దిగ్వలయము
నీ కోపమే ప్రళయము-కరుణించి
మమ్మేలు నీవారము ॥లా॥

చ॥ లలితాపరార్ధ ధాత్రీ-యోగి, లలి-తానంద
దివ్యకీర్తీ
నీలమేఘాభగాత్రీ-గాయత్రి సచ్చిదాన ద
మూర్తీ ॥లా॥

చ॥ బ్రహ్మాండముల బ్రోవను-చాముండి
యాగ మండపమందున
ఓంకార మనుడోలిక-వెలయించి
యూగింతు నీకేళిక ॥లా॥

చ॥ ఎంత చక్కని తల్లివే-సంతత, స-దానంద
గుణవల్లివే
పశుమలేశుని తల్లివే గోపాల-దాసునేలెడి
దానవే ॥లా॥

## 69. రాగం-బేహాగ్ : తాళం-ఆది

ప॥ కరుణాగుణ నిలయా-ఇదే
తరుణమయా నన్ను-కావరావయ్యా ॥క॥

అ.ప॥ శరణు శరణు-శరవణభవ (నీదు)
చరణములే కొల్చినానయ్యా ॥క॥

చ॥ ఇమ్మహిలో నిన్ను-నమ్మిన వాడిని
సమ్మతి గాచితివని-సేవింటిని
తనువు, ధనము, మానము, ప్రాణము
తమకే అంకితము-చేసితినయ్యా
ఓ పరమాత్మా, ఓ పరంజ్యోతీ
పశుమతేశ, గోపాలదాస పోష ॥క॥

## 70. రాగం-సావేరి : తాళం-ఆది

ప॥ దారి తెలియని దీనుడరా
పరమ పురుష-నీవే బ్రోవరా....ఏ ॥దారి॥

అ.ప॥ తిరిగితిరిగి వేసారి వచ్చెనిక
శరణు శరవణభవ-శరణు
దీనదయా భరణ ॥దారి॥

చ॥ హరహరా, పరద్రవ్య, పరనింద
పరవిషయా పక్తుడనై, నే
పరలోకముల మాటయే మరచి
పంకమగ్న సూకరమువలె తిరిగితిని ॥దారి॥

చ॥ మతబేధము, సిద్ధాంతబేధములు
వాదబేధముల గజిబిజిలో
సతమతమై మదిదిరుగ సతము, నా
సికులజేరి నీ పదముల కెడమైతిని ॥దారి॥

చ॥ వల్లీ మనోహరా, దేవసేనాపతే
స్కంధా, మురుగా యనుచునే
నొకసారి మనసార జీరశివ
శివానేలవిడచి సామయ్యే నా బ్రతుకు ॥దారి॥

చ॥ పాపిని, రోగిని, దరిద్రుడను, శుభ
కర్మమొకటియైన చేయనేరను
యేపుమీర దయజాలగల నీవు
చేపట్టకున్ననాకు గతి నున్న ఏ ॥దారి॥

చ॥ వారము నిజదాసుల నేలుకొనవో
తారకాది వైరుల ద జేర్చవో
భారమా ననుబోలు దీనుడిది
బేరమా, కుబేరహితుని సుతుడ, నీ ॥దారి॥

చ॥ సారసదళ లోచనా-సరస
గుణసార ఉదారధనా
మారహర తనూభవ సుకుమార రవి
తేజ, రతిరాజ, భక్తకల్పభూజ-నీ ॥దారి॥

చ॥ కరుణాకరుడు శుభంకరుడు తండ్రి
సర్వమంగళ జ్ఞానమాంబ జనని
వరసిద్ధి వినాయకుని తమ్ముడవు
సరగున ననునేలగ నిది తరుణము నే ॥దారి॥

చ॥ తొలి బాముస చేసిన కర్మంబున
కలిలో జనియించితి నిక జాలును
సలలిత లలితా నందాశ్రితుడను
తెలియవా, పశుమలేశ గోపాలుడ, నీ ॥దారి॥

## 71. రాగం-అమీరు : తాళం-ఆది

ప॥ సరసుడవని నమ్మినందుకు-నీ
సన్నిధి యొసగని దెందుకు-ఎంతో ॥సర॥

అ.ప॥ ఘోర పాప సంకలిత సంసార
సాగరమును తరియింపగలేక
అలసియున్న ననుగావ భారమా
చలమా పిచ్చుకపై బ్రహ్మాస్త్రమా ॥సర॥

చ॥ మేరు సమాన సుధీర సుకు
మార సుందర శరీర
పర-శివ కామసుందరీ, బాల
సుబ్రహ్మణ్య-బ్రహ్మణ్య హృద్విహార ॥సర॥

దు॥ తారక ప్రముఖాది వీర హరణా
నారదాదిముని సేవిత చరణా
నిరత పళుమల గిరీంద్ర నికేతన
వరద, భక్త గోపాలదాస పోషణ ॥సర॥

## 72. శ్రీలలితానందాష్టకము

భజశ్రీ లలితానంద గురుంభజ
భజరే సద్గురు మూఢమతే
త్యజరే దుర్గుణ సముదాయమ్ముల
నిజమిది. మోక్షపు మార్గమురా ॥భజ॥

1. నేను నీవనెడి యహమును వీడి
నాది నీదనెడి యజ్ఞత వీడి
సర్వము దేవుని మహిమయె నమ్మని
సత్యము దెల్పిన సద్గురు స్వామి ॥భజ॥

2. శాంతియు దాంతియు సత్యము శౌచము
భ్రాంతి నాశనము చేయునురా
వేదాంతమ్మిది విజ్ఞానమ్మిది
సిద్ధాంతమ్మని తెలిపిన స్వామి ॥భజ॥

3. ధర్మాధర్మ విచక్షణ లేక
మర్మము తెలియని మూఢాత్ములకు
కర్మయె జ్ఞానము కర్మయె మోక్షము
మర్మం బిదియని తెలిపిన స్వామి ॥భజ॥

4. అవశ్య మనుభోక్తవ్యము కర్మము
అవమతులిది మది తెలియరురా
సంచితమైనను సరిగా చేసిన
మంచియౌ ననుచు తెలిపిన స్వామి ॥భజ॥

5. ఇలలో సంసారం బతి స్థిరమని
చలమతులై తల పోసెదరు
కలకాలమ్మిది నిలువబోదు ఒక
కలవలె క్షణమని తెలిపిన స్వామి ॥భజ॥

6. దేహేంద్రియము లశాశ్వతమైనవి
గేహారామము లంతియెరా
ఊహాతీతంబైనది బ్రహ్మం
బది గనవలెనని తెలిపిన స్వామి ॥భజ॥

7. దేవుడు లేడు వేదము లేదు
వర్ణాశ్రమములు మొదలే లేవు
భేదమె లేదను నాస్తికులకు
నవైదిక కర్మలు దెలిపిన స్వామి ॥భజ॥

8. పశుమల యందున వేంచేసిన శ్రీ
పశుపతి తనయుని నమ్ముమురా
కలిలో జనులకు శుభముల నొసగగ
సులభుండనుచును తెలిపిన స్వామి ॥భజ॥

## 73. రాగం-హిందోళం : తాళం-ఆది

ప॥ అరుదుగ దొరికెను-దరిశన భాగ్యము
అరుణోదయ వేళను-చాలా ॥అ॥

అ.ప॥ అద్రిజ తనయుడు-ఆరు ముఖుడు, యోగ
నిద్రనుండి లేచి-యరుదెంచె చూడరె ॥అ॥

చ॥ మందయానలు-వల్లి, దేవసేనలు
అందముగాకై-దండలిడి నడువ
దాసుడైన గోపాలుని మతిగొన
పశుపల కైవల్య-ధామ ద్వారమున

దు॥ ఓం నమో సుబ్రహ్మణ్యాయ
ఓం నమో కార్తికేయాయ
భవతు, భవతు, తవ సుప్రభాతమని
భక్తజనులానంద భరితులై గొలువ ॥అ॥

## 74. రాగం-శంకరాభరణం : తాళం-ఆట

ప॥ ఎందుకు నీ వవతారమైనది ॥ఎం॥

అ.ప॥ కార్తికేయ, కుమార, శంకర, భ
క్తార్తిని బోరార్చి కాపాడకపోతే ॥ఎం॥

చ॥ కలిలోన జనియించినాము, ఎపుడల
ఖలుల సంగతిజేరి-పతితులమైనాము
సులభుడైన లలితానంద రూపముతోడ
యవతరించియు మమ్ము-ఆదరించకపోతే ॥ఎం॥

చ॥ నీ దారినే నడచినాము - నీవే
దొరవని నీయాజ్ఞ-నాటకున్నాము
కరుణాకరా జ్ఞాన మాంబా సుతుడవయ్య
కరుణించి మమువేగ-కాపాడ రాకున్న ॥ఎందు॥

చ॥ సంసారమున మునిగినాము-పాప
పంకము తరియించు-దారిగనలేము
గురువు, దైవము, హితుడు-పరమార్థమీవని
నమ్మియున్నందుకు-దయమాలి యున్నావు ॥ఎం॥

చ॥ పశుమలేశుడ పైనదెందుకు-ప్రణ
తార్తిహరుడవను-బిరుదు ఎందులకు
గోపాలదాసుని-దోసాల క్షమియించి
కారుణ్యవారిధీ-కాపాడకపోతే ॥ఎం॥

## 75. రాగం-తరంగిణి : తాళం-రూపకం

ప॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే ॥హ॥

చ॥ శివాయ శివతరాయ
చిన్మయాయ పరాత్పరాయ
నమో నమో కార్తికేయ
నమో నమో షణ్ముఖాయ

దు॥ హరి శివాది యన్వయములు
శరవణభవు చిహ్నములని
పశుమలేశు గొలిచిన-గో
పాలదాసు భజియించెను ॥హ॥

## 76. రాగం-చారుకేశి : తాళం-ఆది

ప॥ పరమ దయాభరణా-శంకర
పాహిపాహి హే-పన్నగ భూషణా ॥ప॥

అ.ప॥ నిర్వికార నిరంజన నిర్గుణా
నిగమాశ్రిత సుగుణాభరణా ॥ప॥

చ॥ భవ బంధ విచ్ఛేదనా-భక్త
భయహరణ-భవానీ రమణా
శ్రీగిరి నిలయా-శ్రీకర సదయా
శివశివ హరహర-పావన హృదయా

దు॥ నటరాజా, రాజకళా భూషిత
నిఖిలదేవ, మునిబృంద సేవిత
పశుమలేశుడైన గుహుని గొల్చిన
గోపాలుడ, దీనుడ, దయాపాత్రుడను ॥ప॥

## 77. రాగం-భవాభరణం : తాళం-ఆది

ప॥ పాలింపగ వేగరావా, నిన్ను
ప్రణుతింతునో దేవదేవా-నన్ను ॥పా॥

అ ప॥ ప్రణతార్తిహరా, భక్త మందార భవదూర
భవ్యగుణా, శంకరా భవదూర-నన్ను ॥పా॥

చ॥ భవవారిధిని దాటగా నావ
కైవల్యమును చేరగా-సూటి త్రోవ
కలనైనను మరువ నీ పాదసేవ
కరుణించవా, ఓ-మహానుభావ ॥పా॥

చ॥ నిన్ను కాదను బ్రహ్మయాగము-పాడు
నిన్ను నమ్మి బ్రతికెను రక్కసి ఱేడు
నినుగొల్చి తరియించె నొక్క సాలీడు
నిన్ను మించిన దైవమే లేదు నన్ను ॥పా॥

చ॥ పరమేశ్వరా పార్వతీ రమణా
పతిత పావనా పన్నగా భరణా
పశుమల గుహుడేలు-గోపాలదాసుడ
పాహిమాం, పాహిమాం-పాహిమాం, నన్ను ॥పా॥

## 78. రాగం-తిలకామోద్ : తాళం-త్రిశ్ర

ప॥ నీ మనసు తెలియక-నీ కథల నరయక
నీపై నా మనసు నిలిపి-నిక్కము నే మోసపోతి ॥నీ॥

అ.ప॥ చక్కదనము కద్దని-జాణలలో పెద్దవని
వలపు సుద్దులున్నవని-పిన్నదెల్ల కల్లలేమొ ॥నీ॥

చ॥ నిన్ను తలచి మరచియుందు
నిన్ను పాడి యలసి యందు
తనువు నీలో చేర-గోరి తాపము చెందు
పొల్లుమాటగాదు నా-యుల్లము చీరిచి చూడుము
కొల్లవోని తనువల్లిని-వల్లిని నను నొల్లవేల ॥నీ॥

చ॥ దిగ్గజముల నుగ్గుజేయు బాలుడవా
దేవేశుని మదమడంచు మల్లుడవా
దేవసేన సుందరిని-కొల్లగొన్న చోరుడవా
తారక ప్రముఖారి-మైన పీరుడవా
పశుమంపై నిలచి లలితా-(నందుడవై) వెలసి
పలుమరు నినుబాడిన గో-పాలుని కరుణించవేం ॥నీ॥

## 79. రాగం-ముఖారి : తాళం-ఆట

ప॥ వేద వేదాంత, సం-వేద్యము వరయోగ
సాధ్యమౌ సుజ్ఞానము-తెల్పెద వినరా
తత్వార్థముల సారము ॥వే॥

చ॥ పోరామి తెలిసి సం-స్కారములంది, వి
కారము లణచి, కు-మార గురునిచేరి
తీరముగనరా-పెద్దలు బోవు, మార్గమిదేరా

దు॥ సారహీన మపార మగు సం
సారమె పరమార్థమని, నిజ
దారసుత ఉదరాది పోషణ
భారమున గురుతెరుగ వైతివి ॥వే॥

చ॥ పంచరంగుల బొమ్మరా-యీ దేహము
వంచనలకు సొమ్మురా
పట్టి కంతల తొట్టి-పుట్టు కంపుల చట్టి
సిగ్గుచేటు నీటి బుగ్గ రీతిని దాటు
ఆరు గుణముల మాటురా-బరువైనట్టి
యీషణముల మూటరా

దు॥ పంచ పంచల నాశ్రయించెడి
చంచలమ్మగు మనసు నడుపగ
సంచితాగామి ప్రారబ్ధము
లంచితమ్ముగ విడువకుండును ॥వే॥

చ॥ వింత వింతల కోర్కులు-సంతసపడ
వెంత దీర్చిన చూడ్కులు
చంద్ర ముఖులనుచు-ఇంద్ర భోగములనుచు
నందనులనుచు ననంతముగా గోరు
ఇంద్రియమ్ముల యాటరా-చూడగ తల
క్రిందు జేసెడి బాటరా

దు॥ మరణమున శరణంబు గల్గును
ధరణి యాకలి యనెడి వ్యాధికి
ఆశ యనియెడి దంటు వ్యాధిగ
వెంటబడు జన్మాంతరమ్మున ॥వే॥

చ॥ పంతము లాడెదరు—అహమిక తోడ
గంతులు వేసెదరు
యీదేహమెటు వచ్చు-తుదకు ఎందున జొచ్చు
వచ్చేపొయ్యే దారి-మచ్చుకైన తెలియదు
హెచ్చులు నీకేలరా-ముచ్చట బడిన
మూడు నాళ్ల సంతరా

దు॥ నీవు చేసిన పాపపుణ్యము
లేయుపాధికి మూలమయ్యెను
నీదు పెత్తనమేమి కలదిది
విధి విధానము తప్పదేరికి ॥వే॥

చ॥ ధనము ధాన్యము గేహము—పశుపుత్రాది
బంధు జాలవు మోహము
కన్నవారలు రారు-కొన్నవారలు వారు
తిన్నదంతయు పాడు-మన్నుగలిసే నాడు
తన్నుకోళ్ల ఏలరా-శరీయించు జాడ
తిన్నగాను చూడరా

దు॥ వేద శాస్త్రము లెంత చదివిన
సప్త సంతానముల నిలిపిన
కర్మఫల మీశ్వర పరమ్ముగ
జరుపకుండిన నిష్ఫలమ్మురా ॥వే॥

చ॥ మత భేదములు లేవురా-జీవులందెల్ల
గతి యొక్కడే చూడరా
యోగ పురుషుల తేప
కైవల్యమునకు త్రోవ
సంసారాబ్ధికి నావ
శరణార్థులను గావ
పళుమల గిరియందున-పరమాత్ముండు
శరవణభవు డుండురా

దు॥ వాసిగా గోపాలదాసుని
దోసమెంచక బ్రోచినాడు
ఇందుధర పుత్రుండు లలితా
నంద గురుడై వెలసినాడు ॥వే॥

# 80. రాగం-నాటనామక్రియ : తాళం-మిశ్ర

ప॥ శరణయ్య శివషణ్ముఖ-శరణు
శరణయ్య శివషణ్ముఖ-నన్ను
కరుణించి కాపాడు-గురుగుహ ॥శ॥

చ॥ తిరుగు మరుగులకోడ-మరుగైన నీజాడ
ఎరుకలేని వాడ-కనజాల కున్నాడ ॥శ॥

చ॥ అండ పిండాండ బ్ర-హ్మాండ మంతటిలో, న
ఖండమై వెలిగేటి-జ్యోతి రూపుడ వీవె ॥శ॥

చ॥ మూడు మూర్తులు నీవు-ముక్కోటి సురలీవు
మూడు మూర్తుల కాది-మూల శక్తివి నీవు ॥శ॥

చ॥ మూల మందున బాల-బిందు వందున లలిత
వైఖరిని శ్రీరాజ-రాజేశ్వరివి నీవు ॥శ॥

చ॥ దేహంబు నీవేను-దేహి వీవేనయ్య
దేహి దేహముల వెలి-గేటి యాత్మవు నీవు ॥శ॥

చ॥ బీజంబు నీవేను-వృక్షంబు నీవేను
బీజ వృక్షములందు-కారణము నీవేను ॥శ॥

చ॥ గురువు నీవేనయ్య-శిష్యుండు నీవేను
గురువు శిష్యునకిచ్చు-ఎరుక వీవేనయ్య ॥శ॥

చ॥ పశుపతి కుమారుడవు-పశువుల విహారుడవు
పొసగ గోపాలదా-సుని బ్రోచుచున్నావు ॥శ॥

## 81. రాగం-భైరవి/బేహాగ్ : తాళం-ఆది

ప॥ స్మరయామి దేవాదిదేవం-మనసా
వరయామి సుజ్ఞాన-సంధాయినం, గుహం ॥స్మ॥

అ ప॥ పరతత్త్వ నిలయం-పాలిత లోక కలయం
హరిహర బ్రహ్మేంద్ర వినుతం, సుబ్రహ్మణ్యం ॥స్మ॥

చ॥ మహదాది ప్రపంచ విదూరం
దహరాకాశ సుశోభితాకారం
పశుమల వరనిలయం ఆగమకాయం
దాస గోపాల విరచిత గేయం ॥స్మ॥

## 82. భజన (జ్యోతిర్లింగములు)

1. జేజే లలితానంద-జేజే యతిచంద్ర
జేజే సద్గుణసాంద్ర-జేజే గురుచంద్ర ॥జే॥

2. నీ నామ స్మరణము-భవ సంతరణము
పాప సంహరణము-తాప విదళనము ॥

3. నీ పాదములె మేము-నమ్మి యున్నామయ్య
పాపాల క్షమియించి-కాపాడ రావయ్య ॥

4. కారుణ్య సాగర-తరుణేందు శేఖర
అరమర సేయకు-అమర సంకటహర ॥

5. పాపములో బుట్టి-పాపము చేబట్టి
పతితుడనై యుంటి-గతినీవే యనియుంటి ॥

6. సంతత సంతోష-అత్యంత మృదుభాష
శరణాగత పోష-స్తవనీయ గురువేష ॥

7. భక్తత్రాణ హృదయ-దంగతాండవ లింగ
సకలాఘ శర్మద-నర్మదోద్భవ లింగ ॥

8. కాశికాపురివాస విశ్వేశ్వర లింగ
దక్షవాటిపుర-భీమేశ్వర లింగ ॥

9. వేదాద్రి నిలయశ్రీ-సాలగ్రామ లింగ
అమరావతి స్థిత-అమరేశ్వర లింగ ॥

10. శ్రీశైలవాసశ్రీ-మల్లికార్జున లింగ
స్వర్ణముఖీ తట-కాళహస్తి లింగ ॥

11. శంకరార్చిత త్యాగ-రాజేశ్వర లింగ
శ్రీకాంచీపురవాస-ఏకాంబ్రేశ్వర లింగ ॥

12. అరుణాచల పుర-వరద జ్యోతిర్లింగ
చిదంబరవాస శ్రీ-నటరాజేశ్వర లింగ ॥

13. కుంభకోణాధిప-కుంభేశ్వర లింగ
కావేరి జలవాస-జంబుకేశ్వర లింగ ॥

14. మధురాపుర నిలయ-సుందరేశ్వర లింగ
ధనుష్కోటి సేతు-రామేశ్వర లింగ ॥

15. తామ్ర పర్ణీవాస వేణునాధ లింగ
శ్రీశుచీంద్రాధిప-స్థాణునాధ లింగ ॥

16. పళమలగిరి లలి-తానందేశ్వర లింగ
పశుపతి సుతవాస-గోపాలార్చిత లింగ ॥
జేజే లలితానంద-జేజే యతిచంద్ర
జేజే సద్గుణ సాంద్ర-జేజే గురుచంద్ర

## 83. రాగం-భూపాళం : తాళం-చాపు

ప॥ మేలుకో శ్రీవల్లీలోల భక్తపాల
వేలధారుడ స్వామి-మేలుకో ॥మే॥

అ.ప॥ వాలాయముగ భక్త-వరుల రక్షింపగ
వేళాయె నా స్వామి-మేలుకో. స్వామి ॥మే॥

చ॥ కలకల మనుచును-ఖగము లెగురసాగె
వలరాజు వెలిబారె-మేలుకో-స్వామి ॥మే॥
తారకారి సూర్యు-డుదయించుచున్నాడు
తారకారివేగ మేలుకో-స్వామి

చ॥ భేరి మృదంగం వా ద్యములు దిక్కులనిండ
భోరు కొలువపాగె-మేలుకో-స్వామి
జయదేవ సేనాని జయ-శూరా సుకుమార
జయజయ షణ్ముఖదేవ-మేలుకో, స్వామి ॥మే॥

చ॥ గగపాదప గపదప యనుచును
చల్లగ పాడెద-మేలుకో, స్వామి ॥మే॥
తాం ధిత్తాం తది-గిణతాం ధిమియని
తాండవించెదనయ్య-మేలుకో, స్వామి ॥మే॥

చ॥ నిద్ర ముద్రాంకిత-మైన మీ కన్నుల
ముద్దు చూచెదనయ్య-మేలుకో, స్వామి ॥మే॥
వల్లి దేవసేన లిరు-వంక కేలూన
వచ్చె తీరు జూతు-మేలుకో, స్వామి ॥మే॥

చ॥ మదయాన లిరువుర-మరగించి నీవెంతో
బడలి యున్నావయ్య-మేలుకో, స్వామి ॥మే॥
నవమల భక్తి పాయస-ములర్పించెద
అరగింతువు వేగ-మేలుకో, స్వామి ॥మే॥

చ॥ సంకట హరణ ఏ-వంక జూచిన, పాప
పంకిలుడను స్వామి-మేలుకో, స్వామి ॥మే॥
అజ్ఞానాంధకార-మందు మునిగిన నాకు
జ్ఞాన జ్యోతిని జూప మేలుకో, స్వామి ॥మే॥

చ॥ పశుమల వాసుడ-పరమ దయానిధే
శరణు మము గన్నయ్య-మేలుకో, స్వామి ॥మే॥
గోపాలదాసుని-పాపాల క్షమియించి
ఏపార కాపాడ-మేలుకో, స్వామి ॥మే॥

## 84. రాగం-భూపాలం : రాగం-ఆట

ప॥ మేలుకొనవే విశ్వ జననీ
మేలుకొనవే శర్వాణీ
సర్వమంగళ, స్కంధ జననీ
మేలుకొనవమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

అ.ప॥ సర్వసాక్షి స-హస్ర కిరణుడు
సూర్యనారాయణుడు రావలె
నీదు కరుణా-రుణాంచలముకు
వేచినాడమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ భేరి కాహళ-పటక శంఖము
ఘోరు కొల్పుచు-మన్న వయ్యదె
దివ్య వైతాళి-కులు కీర్తిని
పాడినారమ్మా-తల్లీ మేలుకొనవె ॥మే॥

చ॥ అమ్మరో నిను-గానకున్నను
జీవులాక్రో-శించినారు
కలకలా రావమ్ము దిక్కులం
చెలగె వినవమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ దుష్టుడౌ మహిషా-సురుడుత్రి
విష్ట పంబదె-అక్రమించెను
లోకములు నల్లాడె-వానిని
చంపగావలెను-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ బ్రాహ్మీకాత్యా-యనీ గౌరీ
దుర్గ మాహే,శ్వరీ-చండీ
కృష్ణ వారాహి, కౌమారీ
వైష్ణవీ, కాళీ-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ ఇంద్ర నీలపు-కాంతి దేహము
చంద్ర చూడము-వహ్ని నేత్రము
అష్టభుజముల-దివ్యరూపము
చూడగోరెదము-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ గజ్జెలందెలు-ఘల్లు మనగను
బొజ్జలో, లో-కములు కదలగ
లాస్యమాడెడి-త్రిపుర సుందరి
శివ మనోరమణీ-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ బ్రాహ్మిరౌద్రీ వైష్ణవీ, రూ
పమునకాల-త్రయము నందున
ద్విజులు కొల్చెద-రమ్మ; జగముల
నేల రావమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ మాతరో శ్రీ-చక్ర నగరము
ద్వారమున బ్ర-హ్మాది సురులును
నారదాది మహా-మునీంద్రులు
నిలచి నారమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ మొదట మూలా-ధారమందున
కామకోటి శి-వాంక మందున
కుండలిని యని-దివ్యరూపున
పవ్వళించితివి-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ చక్కగా సుషుమ్న యనియెడి
రథము నధిరోహించి వేగమె
ఇడా పింగళ-లనెడి యశ్వము
లర్థి లాగగను-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ భవ్యమౌ శ్రీ-విష్ణు స్థానము
పురము స్వాధి-ష్టాన నామము
ఆరు దళముల-కోటలోనికి
వేగ చేరవలెన్-తల్లీ, మేలుకొనవే ॥మే॥

చ॥ రుద్రదేవుడు-నిలచినాడదె
మహిమ మణి, పూ-రకము నగరము
దశదళంబుల-పురములోనికి
దారి గనవలెను-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ పూర్ణగిరి బం-గారు పీఠము
ప్రణవ నగరము-అనాహతము
పదియు రెండు ము-ఖముల వెలసెను
చూడగావలెను-తల్లీ మేలుకొనవె ॥మే॥

చ॥ షోడ శాస్త్రకమై విశుద్ధ, పు
రంబు జలం-ధరాసనమున
శ్రీ సదాశివుడున్న వైఖరి
గాంచగావలెను-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ ద్విదళమై వెలుగొందు అజ్ఞా
నగరమున-ఉడ్యాణ పీఠము
పరబ్రహ్మం-బున్నవాడట
తెలుసుకోవలెను-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ కోటి సూర్య ప్రకాశమై-ప్రణ
వాంత మమృత-కారణమ్మది
సహస్రారమ్మనెడి నగరము
చేరవలెనమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ నీదు అందము-నీదు చందము
నీదు శౌర్యము-నీదు కరుణ
నీదు రాజస-మెందు గానము
నిజము నిజమమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ దీనుడను పా-పాత్ముడను, రో
గార్తుడను రి-క్తుండ నిన్నే
శరణమంచును-మ్రొక్కువాడను
బ్రోవ వలెనమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ మహిని సాగర-తీరమందున
వాడరేవు పురా-నలలితా
నంద సిద్ధాశ్ర-మము నందున
వెలసినావమ్మా-తల్లీ మేలుకొనవే ॥మే॥

చ॥ వకుమలాఖ్యము నగమునేలెడి
గుహుని గొల్చిన-దాసదాసుడు
దీనుడీ గో-పాలదాసుని
దయను గనవలెను తల్లీ మేలుకొనవే ॥మే॥

## 85. రాగం-కాంభోజి : తాళం-ఝంపె

ప॥ మంగళం భవతుతే-మంగళం భవతుతే
సర్వమంగళ దాయినీ-కాత్యాయని ॥మం॥

అ.ప॥ మంగళం త్రిపురసుందరీ-త్రిపురేశ్వరి
మంగళం శ్రీరాజ-రాజేశ్వరీ దేవి ॥మం॥

చ॥ సంసార పంక ని-ర్మగ్న సముద్ధరణ
కంసారి సోదరీ-కరుణామయి
వేద వేద్యావేద-రూప వేదాంతార్థ
వందారు జనవత్సలా-సుకుశలా ॥మం॥

చ॥ భక్త ప్రియా భక్త-సౌభాగ్యదాయిని
భావనా మాత్ర సం-తుష్ట హృదయా
బుధసేవితా సువా-సిని పూజన ప్రియా
భవమహారణ్య వి-చ్ఛేదన నిపుణ ॥మం॥

చ॥ హ్రీంకార పంజర-శుకీ కల్యాణీ
ఇష్టసిద్ధి ప్రదాత్రీ-గాయత్రి
ఓంకార రూపిణి-ఓడ్యాణ నిలయిని
రాజరాజార్చిత-పదా సర్వదా ॥మం॥

చ॥ శైలేంద్ర తనయ-లలితానంద భావితా
హంస మంత్రార్థ రూపా
శశిశేఖరీ సహా-శివ మనోహారిణీ
పశుమలేశ్వరదాస-గోపాల పూజితా ॥మం॥

## 86. రాగం-ఉమాభరణం : తాళం-ఆది

ప॥ వందనమిదె గైకొనవమ్మా, త్రిపుర
సుందరి నను దయగను మమ్మా ॥వం॥

అ.ప॥ బృందారక నిజబృంద నిషేవిత
సింధూర పదా-చిన్మయ రూపిణి ॥వం॥

చ॥ ముని దేవతలు మునిగణములు ఆర్తులై
నిను వేడిన చాలా కనికరించి
దుష్టాత్ముడు మహిషాసురుని, ఘోర
నిష్టతో నవరాత్రముల నిర్జించిన
జయజయ దుర్గా-జయ జగదంబా

దు॥ దయ నను బ్రోవుము దీన జనావని
పశుమలేశ దాసుడ గోపాలుడ ॥వం॥

## 87. రాగం-ఆనంద భైరవి : తాళం-ఆట

ప॥ 1. తమ్ముడా ఒక మాట దెల్పెదరా, విది
తమ్ముగా మది నమ్మితే పరసుఖము గల్గునురా ॥త॥

అ.ప॥ వమ్ముగాదిది సమ్మరా, సాధకులకిది క
ల్పమ్మురా, నిష్కామముగ సేవింప-నీ జ్ఞా
నమ్ము నా గురుదేవుడిచ్చెరా ॥త॥

2. జనన మరణములనెడు వ్యాధులురా, యీ
జీవకోటికి, వీని గడచు వుపాయమున్నదిరా
కామక్రోధము లోభమోహము మదము మా
త్సర్యములద్రోసి । నీ మముల చిత్తమును
శాంతి శ, మమ్ములను గొలుసుల బిగింపరా ॥త॥

3. మాయగా నశియించి పోవునురా, ఈమాయ
తెలియక, కాయమే పరమార్థ మందురురా
ఎందుకీ దేహాభిమానము, ఎందుకీ కొరగాని భోగము
సందు చూచి యు, ముండు తనలో
కంబునకు గొనిపోవు జూడరా ॥త॥

4. మనసనేదొక పిచ్చికోతిరా, ఇం
ద్రియములారును నిలువనీయని జోరీగలురా
కోరికలు నాపైన సుఖఃదుఃఖములు నాశయు
నీర్ష్యయును గజి, బిజిగ పెడమార్గమును త్రోయగ,
మనసే కారణమని నమ్మరా ॥తె॥

5. చెలువముగ నీ మనసు నిల్పుమురా, యీ
రేడు జగముల గెలువరానిది యేది లేదురా
వాదములపని లేదురా, మత బేధమ్ముల తెగగోయరా
వేదరూపుండైన సద్గురు, మూర్తిదయ సాధించరా ॥త॥

6. గురువులను వెదికేవు తాశరా, గురి
కుదిరి యుంటే, గురువు తానై నిన్ను చేరునురా
సాధు సజ్జన గోష్టిలోన, ద్బోధనలు విని
మనసు లోపల
గాఢమౌ నమ్మకముతోనవి, యా,చరణ యందుంచు
కోరా ॥త॥

7. శాంతి సత్యము దయయు మొదటిదిరా, అష్టాంగ
యోగికి శుచియు నీశ్వర భక్తి రెండురా
వరుస నాసన శుద్ధి ప్రాణా, యామ ప్రత్యాహార
ధ్యానము
ధారణమును సమాధి యను నీ ఎనిమిదిని సాధించ
వలెరా ॥త॥

8. గురుని రూపము మనసు చేర్చుమురా, కుదురుగా
గూర్చొని కుంభకము సాధించి నిల్పుమురా
నాదబిందు కళాత్మకంబగు, ప్రణవమును
పలుమారు బల్కుచు
మాటినేకము చేయ మాటికి, మూలమౌ రూపంబు
దొరకురా ॥త॥

9. కరము లోతగు బావియే గురుడు, మధురమౌ నిర్మల
జలములే జ్ఞానమ్ము తెలియుమురా, ని
ష్కామ మనియెడి తాటికిని కడుశ్రద్ధ యనియెడి
కడవగట్టి
భక్తియను భుజ బలముతో కడు
యుక్తిగా తోడంగ వలయురా ॥త॥

10. మందమతులై రేమి యీ జనులు, కరతలామలకము
చందమిది గనరే దివాంధములు
నిత్య శుద్ధమఖండ మద్వైతమ్మునౌ జ్ఞానమ్ము గోరక
ఇహ సుఖమ్ము లెగోరి గురుదేవుం
సన్నిధానము వమ్ము చేసిరి ॥త॥

11. గురువుపై మది నిలిపి యుంచుమురా, భారమ్ము ల
న్నియు
గురువు పైనే వదిలి యుండుమురా
గురువె తల్లియు, గురువె తండ్రియు, గురువె
మిత్రుడు
గురువు గుర్వుల గురువు లలితా,
నంద గురుడని నమ్మియుండరా ॥త॥

12. వశుమ లేశుండైన గురుగుహుండే, శశిమౌళి నుతుడు
పొసగ లలితానందుడైనాడు
వాసిగా గోపాలదాసుని, దోసముల ద్రోరార్చివాడు
భానుకంబుగనేడు లింగ, స్వరూపమందున
వెలసినాడు ॥త॥

## 88. శ్రీ లలితానంద నక్షత్రమాల

### రాగం-నాదనామ క్రియ : తాళం-ఆది

ప॥ ఆనందరో బ్రహ్మానందం—నీ, నామస్మరణం ఆనందం
అమల శ్రీ లలితానందా-నీ, నామస్మరణం ఆనందం ॥

1. అశరణ శరణా అతులిత కరుణా-అఖిలానంద గుణాభరణా
ఆశ్రితవత్సల ఆర్తజనావన-అతులిత శ్రీలలితానందా

2. ఇహపరదాయక ఇభవక్త్రానుజ ఇష్టసిద్ధి లలితానందా
ఈతిభీతిహర ఈశ్వర సన్నిభ-ఈడనీయ లలితానందా ॥

3. ఉత్తమ పురుషా ఉత్సవప్రియా-ఉత్కృష్టా లలితానందా
ఊర్జితకీర్తే ఊర్మిహరా ముని-పూజితశ్రీ లలితానందా ॥

4. ఋజు రూపా ఋజు మార్గదర్శకా-ఋతంభరా లలితానందా
ఌప్తపాప భవలుంఠన పండిత-దండధారి లలితానందా ॥

5. ఏణాంకధరా పరావతారా-ఏకలింగ లలితానందా
ఓదనప్రియ, నిత్యోదనదాయక-ఓంకారా లలితానందా ॥

6. ఔషధరూపా, ఔషధకర, పర-మౌదార్యా లలితానందా
అంగదహర సర్వాంగ సుందర-అంగలింగ లలితానందా ॥

7. కమనీయ మనోహర రూపా, కలి-కల్మషహర లలితానందా
ఖరహర మురహర వాణీ మనోహర మూలరూప లలితానందా॥

8. గురుగుహ మూర్తే గుహ్యజ్ఞానస-ద్గురుమూర్తే లలితానందా
ఘోరపాప భయ ఖండిత, దండిత-దుర్జనతతి లలితానందా ॥

9. జ్ఞానజ్ఞేయ జ్ఞాతృరూపని-త్యానందా లలితానందా
చిత్స్వరూప చేతన చైతన్యా-చిదానంద లలితానందా ॥

10. చాత్ర రక్షణాంకిత కంకణధర-కరుణాలయ లలితానందా
జన్మాంతర కర్మని బర్హణ, జిత-కామక్రోధ లలితానందా ॥

11. ఝటితి పాప సంచయ నిర్వ్యాపిత-దారిద్ర్యా లలితానందా
చిణిచిణ్యాది సునాద విలోలా-సిద్ధరాజ లలితానందా ॥

12. టంకృత గంభీర వచాను హృదయా-మామక శ్రీ లలితానందా
ఢుంఠి వినాయక పూజ పరాయణ పరమ భక్త లలితానందా ॥

13. తీవ్రతపసి తతీక్ష్ణ మూర్తిత ద్రూపశ్రీ లలితానందా
ధర్మదేవ సద్ధర్మ నిరూప సు-ధీవరశ్రీ లలితానందా ॥

14. దీనవత్సలా దైన్య విమోచన దయానిధే లలితానందా
దరణీ సురవర ధరణీ సురప్రియ-ధైర్యసాంద్ర లలితానందా॥

15. నిర్మలరూపా నిత్యానందా-నిరవద్యా లలితానందా
పరమ పురుష, పతితావన, పావన-నామశ్రీ లలితానందా ॥

16. ఫణిరాజ విభూషా ఫణిరూపా పాపహరా లలితానందా
బుద్ధ రూపధర బుధజన సేవిత-బుద్ధాశ్రయ లలితానందా ॥

17 భుక్తిముక్తి సంధాత నిఖిలభువ-నాశ్రయదా లలితానందా
మహనీయా మహిమా ప్రదర్శకా-మంగళకర లలితానందా ॥

18. యజ్ఞప్రియ బహుయజ్ఞ విధాయక-యజ్ఞేశా లలితానందా
రాగద్వేష వినాశకరా,య-త్యాశ్రమశ్రీ లలితానందా ॥

19. లలితారాధన లక్షార్చనప్రియ-లావణ్యా లలితానందా
విద్యేశా, విబుధాశ్రిత పాదసరోజశ్రీ లలితానందా ॥

20. శైవధర్మప్రియ శంకర, భవనా-శంకరశ్రీ లలితానందా
సర్వధర్మసహ, సర్వాశ్రయ, సం-గీతప్రియ లలితానందా ॥

21. షట్చక్రస్థిత షణ్ముఖరూప,ష-డైశ్వర్యా లలితానందా
హరిహర భేద విదూరా హలికులి-శాంకితశ్రీ లలితానందా ॥

22. క్షమాగుణాశ్రయ క్షేమకరాప్రణ-వాక్షరశ్రీ లలితానందా
మత్తోన్మత్త పిశాచ విదారణ-మంత్ర తంత్ర లలితానందా ॥

23. వాతపిత్త కఫరోగ విదారణ-వైద్య శ్రేష్ఠ లలితానందా
భూత భవిష్య ద్వర్తమానకృత-కర్మద్రష్ట లలితానందా ॥

24. దేవాలయ నిర్మాణ ప్రవీణా-ఆగమజ్ఞ లలితానందా
చాతుర్వర్ణ విధాయక శృతిహిత-ధర్మపాల లలితానందా ॥

25. గాయత్రీ షణ్ముఖ యాగక్రియ-మహనీయా లలితానందా
శతరుద్రశ్రీ చాముండీ మఖ-నిర్వాహక లలితానందా ॥

26. తనియెలు పురహర త్రిపురసుందరీ-నిత్యపూజ లలితానందా
వాడరేవు ఆశ్రమవాసప్రియ-వర్ణనీయ లలితానందా ॥

27. పశుపతి తనయా పశుమలనిలయా-పరమేశా లలితానందా ॥
పరిపోషిత గోపాలదాన సువి-శేషశ్రీ లలితానందా ॥

## 89. తత్త్వము రాగం-ముఖారి : తాళం-ఆట

ప॥ గురుదేవ గురుదేవ గురుదేవరా లలి
తానంద గురుదేవ-కరుణించరా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

1. అనుదినమును ఉదర-పోషణకై ఎన్నో
అనుచితములను నేను-చాల చేసితిరా, స్వామీ
అఘముల పాలైతిరా
తనువే శాశ్వతమని-ధనమే ఘనమని
కనులు మూయక మంచి-దారి తెలియనురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

2. చాలా గర్భసర-కమ్ముల చరియించి
కాలాను గతుడనై-గాసి చెందితిరా, స్వామీ
చాలా యలసితిరా
ఏనాడు మొదలాయెనో-నాకీ యాత్ర
ఏనాటికైనా వి-శ్రాంతి కలిగేనా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

3. ఇరువది నలువురు చుట్టాలట-ఆపై
ఆరుగురు ఆరవు చుట్టాలట, స్వామీ
వదిలే దారి లేదట
పొమ్మన్న పోరు ముగ్గురు పాత చుట్టాలు
ఏ మందు వీరికై-మునిగిపోయితిరా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

4. కన్నవారని తల్లి-దండ్రుల మమత
కొన్న కాంతపైన మరి-కొంత మమత, స్వామీ
మరచే దారి కానరా
కన్నబిడ్డలపైన మరియు-చాలా మమత
నిన్ను తలచుటకైన-నెరవులేదాయె, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

5. తాను చేసిన కర్మ ఫలము చాలదని
కొసరితే దొరకేటి-దారి కనబడదు, స్వామీ
ఆశ మాత్రము వీడదు
ఆశకు మనసొగ్గి ఈసు లోపల మగ్గి
యీసు తీరక వట్టి-యేడ్పులాయెనురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

6. తాను పోయిన దారి-చాలా మంచి దారి
తాను మునిగిన కంపు-జలమే గౌతమిరా, స్వామీ
ఒరుల నమ్మనురా
శృతులు స్మృతులు చాల పెద్దలు తెలిపిన
నీతులు చెవికింత-యింపు గొలుపవురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

7. వేషములకు వట్టి- యిచ్ఛకములకును
భేషజములకెంతో మెప్పు కలిగెనురా, స్వామీ
తప్పే గెలిచెనురా
తిన్నగ నీదు మార్గమున పోవుదమంటే
అన్నిట అవమాన మెదురాయెరా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

8. నీవున్ననాడు చూ-పిన దంత మరుపాయె
ఎవరో చెప్పిన మాట-ఎరుకాయెరా, స్వామీ
ఎంతో చవులు గొలిపెరా
మంచి యేదో యిందు-చెడుగేదో తెలియక
వంచనలకు పాలై-వంతలాయెనురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

9. సదసత్తులేవో ధర్మా-ధర్మములు యేవో
సాధన చేయగచాలు తెలియదురా, స్వామీ
యుక్తాయుక్తము లెరుగరా
అన్నిటికిని నీవే యున్నావనుచు నమ్మి
తిన్నగా నిదురించి నేనుంటిరా, స్వామీ
దారి-జూపి కావరా ॥గురు॥

10. యోగ సాధన చేయ-రోగ బాధ పోదు
ధర్మ నిష్ఠకు మనసు-మసలుకోలేదు, స్వామీ
భక్తి చాలదురా
నరజన్మ మెత్తియు-పురుషార్థముల నెరుగ
కారుచీకటిలోన-చరియించుటాయె, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

11. విషయాంతరముల మని-సుంచక నిను నమ్మి
కొలిచితే భరియింతు-నని వలుకవా, స్వామీ
రక్షింతునని తెలుపవా
అన్యుల నెవ్వరి నాశ్రయించను, ఆ
పన్నుడ ననుగావ-జాగు సేయకురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

12. ఏమి తెల్పుదు స్వామి-నా దీన చరితము
కడు కష్ట భరితము-కడు దుర్భరము, స్వామీ
జాలి కాకరము
సర్వము తెలిసిన-జాడ తోచుటెగాని
అజ్ఞానమున-అల్లాడు టాయెనురా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

13. సర్వజ్ఞుడవు సర్వ-జీవాంతర్యామివి
సర్వ వరదుడ వీవుగా, స్వామీ
సర్వలోకేశుడవు
దాసానుదాస చర, మూవధి దాసుడ
దీనాతి దీనుడ-దయజూపరారా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

14. నీ వారిలో ఒకడ-నైతినని తెలుపు
కొను భాగ్యము కలిగె-భయము లేదంటి, స్వామీ
భద్రమే నంటి
నీ దివ్యపాద దర-శనమైన దయచేసి
నన్నాదరింపవు-దయమాలినావు, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

15. నీ కరుణ గలిగితె-లోకాలన్నీ నడిచె
నీ కరుణ గలిగితె-గ్రహములే తిరిగె, స్వామీ
లోకేశులే నిలచిరి
అణు మాత్రుడను కరుణ-లేశమైతే చాలు
క్షణమోర్వలేను యీ-భవమీదలేను, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

16. పశుమల వరధామ-పరమపావన నామ
భక్తలోకావన వరకీర్తికామా, స్వామీ
నన్నుబ్రోవ భారమా
గోపాలదాసుడ నిన్నే నమ్మినవాడ
దోసమెంచక వేగ-నాపాదరావా, స్వామీ
దారి జూపి కావరా ॥గురు॥

## 90. రాగం-కళ్యాణి : తాళం-ఆది

పల్లవి॥ అకారాది క్షకారాంత పదముల స
హస్రనామ బూజసేతు కొనుమిదె ॥అ॥

అ.ప॥ వికార రహిత శుభా, కార(శ్రీ) ప్రణ
వాకార శంభుని వర కుమార ॥అ॥

చ॥ ధాత్రే, ఐశ్వర్య సంపత్ప్రదాత్రే-
షణ్ముఖ విరాజిత సుగాత్రే
కామరూప కార్తికేయ మంగళ
కరాబుధ జనోద్ధరా యఘహారా ॥అ॥

చ॥ ఏరా, నను బ్రోవ కున్నావిదేరా
ప్రణతార్తిహరుడ వెటులౌరా
శూర పశుమల విహార ధీర
గోపాలదాస మానస సంచార ॥అ॥

## 91. రాగం-ధన్యాసి : తాళం-ఆది

ప॥ ధూపదీప కైంకర్యము గొనుమిదె
ధూర్జటి వర తనయా ॥ధూ॥

అ.ప॥ మా పాపజాలముల పారద్రోలి, కా
పాడెదవని మది నమ్మితినయ్యా ॥ధూ॥

చ॥ కోపమేల నీకన్నను మాకిక
ప్రాపు లేకనుచు నమ్మితయా
పాప జందెముల మేటి తమ్ముడవు
తాపము దీర్పగ వేగమె రావా ॥ధూ॥

చ॥ పశుమల గిరిపై భక్త జనంబుల
గాసిదీర్ప నెలకొంటివయా
వాసిమీర గోపాలదాసు మన
సారమొసంగు దశాంగ యుక్తమగు ॥ధూ॥

## 92. రాగం-మోహన : తాళం-ఆట

ప॥ స్నాన మవధారయ-ప్రణ
తోస్మిమాం పరిపాలయ ॥స్నా॥

అ.ప॥ అవధారు దేవ-పావక దేహ తేజము
ఆదిత్యకోటి రూ-పమున వెలుగొండెడి ॥స్నా॥

చ॥ ముక్కోటి తీర్థముల, చక్కని స్వామి
మక్కువతో పెచ్చితి
చక్కని వల్లీ దే-వసేన లిరువురు
గ్రక్కున హేమ-కుంభములతో బోయగ ॥స్నా॥

చ॥ పాలు మీగడ మంచితేనియ
దధి యుతము పంచామృతంబులు
మంచి రంభా ఫలములను, న
మంచితమ్ముగ గలిపినాడను ॥స్నా॥

చ॥ దేవసేన వల్లభ-దేవోత్తమ
దీన సంరక్ష దక్ష
పశుమలవాన గో పాలదాస పోష
అనదృశ శాశ్వదై-శ్వర్య విభాస ॥స్నా॥

దు॥ కమ్మ కస్తురి మంచి గంధము
క్రొత్తదౌ జవ్వాది గలిపితి
తేట గొజ్జగి నీట ఘుమఘుమ
లాడు పన్నీరుంచి నాడను ॥స్వా॥

## 93. రాగం-కేదారము : తాళం-రూపకం

ప॥ ఆరగింపరావా - ఓ
ఆశ్రిత సర్వార్థ దాత ॥ఆ॥

అ.ప॥ ఆనందకరా, కళా
ధరాత్మజా—దయాపరా ॥ఆ॥

చ॥ సృష్టి స్థితిలయ కరాయ
సర్వ జీవాంతర్గతాయ
మహాసేనాయ, సదా
మృష్టాన్న దాయకాయ

దు॥ అద్రినుతా పుత - పళని
లాద్రినిలయ అప్రమేయ
భక్తితో గోపాలదాసు
డొనగు పాయసంబు వేగ ॥ఆ॥

## ఉపచార కీర్తనలు

## 94. రాగం-ఝంఝూటి : తాళం-త్రిశ్రి

### ఆహ్వానము/ఆసనము

వేంచేయవయ్యా మమ్మేలు సుందర సుబ్రహ్మణ్య ॥వేం॥
పంచముఖుని వర కుమార పరాత్పరా పరమేశ్వర ॥వేం॥
ఆహ్వానము చేరునయ్య ఆదరించి కొలువీయగ ॥వేం॥

ప్రణవ మందిరమున-నవరత్న ఖచితమైన
కాంచన సింహాసనమును-అంచితముగ యుంచినాను ॥వేం॥

పళమలేశ రార, గోపాలదాసు మనసార
షోడశోపచార విధిని-పూజ సేయ గోరినాడు ॥వేం॥

95. రాగం—కేదారం
శంకరాభరణం
కామ వర్ధని
తాళం-త్రిశ్రి

ధ్యానం

ప॥ జ్ఞాన వైరాగ్యములను కోరి-మీ పదాంబుజము
ధ్యానింతును సిద్ధికొరకు చేరి-ఓ శరవణభవ ॥జ్ఞా॥

అ.ప॥ కంజ భవాద్యమరులును, కుంభ సంభవాదిమునులు
వంజిల్లు హృదాంబుజముల-బంధించి రమించినారు ॥జ్ఞా॥

చ॥ 1. పంచేంద్రియములను నిరసించి-కామాదులైన
దుర్గుణ షట్కమును ప'హరించి, శమాది సుగుణ
సిధియౌ గురుపదములను వరించి, సేవించి
తాపత్రయముల భరించి, త్రికరణముల [illegible]
బుద్ధిని సారించి, పరబ్రహ్మ, నిను చేరుకొరకు ॥జ్ఞా॥

2 గమనా గమనముల గతులనెరిగి, సమీరణమును
బంధించి నిలుపు మార్గమెరిగి-కుండలిని నిదుర
మేలుకొల్పు యుక్తిని సాదించి, గమించి
వరుస నారు చక్రములను గ్రంధిత్రయములను దాటి
కోటి సూర్యతేజా, పరంజ్యోతీ, నిను చేరుకొరకు ॥జ్ఞా॥

3 మనోమల త్యాగమ్మను స్నానం బొనరించి
ద్వైత వర్జితమ్మను నేకాంతం-సాధించి
నిర్విషయమ్మగు మనసను ధ్యానం—సాధన చేసి
పళుమలవాసా, దేవసేన వల్లి సమేత
గోపాలదాసుడ లలితానంద బుధార్చితుండ ॥జ్ఞా॥

## 96. రాగం-సురటి : తాళం-ఆది అర్ఘ్యం

దేవాది దేవా, మమ్మేల రావయ్య
మహానుభావా ॥దే॥

భావాతీతా, సర్వసమ భావ
దయాహృదయా మహోదయ ॥దే॥

శక్తిని ధరించి వరదాభయ
ముద్రల నవధరించి
భవభయములను నివారించు నీ
కరపల్లవముల కర్ఘ్య మిత్తునిదె ॥దే॥

పశుమలపై నిలిచి, కలిమా
నవుల చాల కనికరించి
పాపహరా, పరాత్పరా, గో
పాలదాస సేవల నవధరించి ॥దే॥

## 97. రాగం-దర్బారు : తాళం-ఆట పాద్యం

మీ దివ్యపాద పద్మముల
భక్తిమీర నర్పింతు పాద్యముల
పరమ పావనములు, శరణాగత త్రాణ
బిరుదాంకితములు, మీవద రాజీవమ్ములు ॥మీ॥

శరవణభవ, శివషణ్ముఖ
శరణు, సర్వేశ పాప పరాఙ్ముఖ
పశుమలదాస గోపాల దాసార్చిత
తరియింతు మీ పాద తీర్థము సేవించి ॥మీ॥

## 98. రాగం-కాంభోజి : తాళం-ఆది ఆచమనీయం

ఆచమనీయం బొసగెదనయ్యా
ఆదిదేవ నీకు
సర్వజీవ సంచార కారణా
నంద రూప, సదాశుచి నీకిదె ॥ఆ॥

పశుమలవాసా మంగళ
వేషా తాపత్రియ శోషా
అసదృశ లలితానంద బుధాశ్రిత
గోపాలదాసార్చిత ఈశా ॥అ॥

## 99. రాగం-హిందుస్థాని తోడి : తాళం-ఆది వస్త్రం

కాత్యాయనీ నందనా-నిరంజనా ॥కా॥
కారుణ్య గుణసార, కలికల్మషహార
సురవైరి సంహార, వరదా, సుబ్రహ్మణ్య ॥కా॥
పశుమలాఖ్యము గోత్రము-గోపాల
దాస కీర్తన పాత్రము
శిఖివాహనము, కుక్కుటకేతనము, శక్తి
చిత్రాలంకృత నీకు, వస్త్రమర్పించెద ॥కా॥

## 100 రాగం-శ్రీరాగము : తాళం-ఆది గంధం

గంధమ్మలదెదనయ్యా ఇం
పొందగ చేకొనవయ్యా
కుందనతేజము మించి సుగంధము
లీను, అందమౌ మీ దేహమునకు ॥గం॥
చందన సారము తీసీ-కాశ్మీర మృగమదము చేర్చి
జవ్వాదియు ఘనసారము గలిపితి
పశుమలేశ-గోపాలదాసుడను ॥గం॥

## 101 రాగం-ముఖారి : తాళం-ఆట తాంబూలం

తాంబూల మిదిగోనయ్యా, మురుగయ్యా ॥తాం॥
అంబోజ ముఖ చిరునవ్వు లొలికెడినీదు
అధరమ్మెరుపులు తిరిగి-యందమ్ము కురిశేను ॥తాం॥
తెల్లనైన మంచి ఆకులు, మంచి
ముత్యాల భస్మంబు, పూగిఫల చూర్ణంబు
ఏలా లవంగ జాపత్రి జాజియు చేర్చి
పశుమల స్వామీ-గోపాలదాసందించు ॥తాం॥

## 102. రాగం–భూపాల : తాళం-చాపు

## ప్రదక్షిణ, నమస్కారములు

ప॥ గంధ సింధుర గమన
అంధమైన శిఖి వాహన
సుందర, షణ్ముఖ భూషణ
వరదా, కృపావనా ॥౧౦॥

చ॥ హర పార్వతి ప్రియ నందన
నారదాది ముని వందన
సురనాయక మద భంజన
సాధుజన మనోరంజన ॥౧౧॥

చ॥ పదునాలుగు భువనములు
కుదురుగ యుదరమున గలుగు
శుద్ధ బుద్ధ ముక్తా-ఖండాద్వయ రూపా ॥౧౨॥

చ॥ పశుపతేశ పరమ పురుష
గోపాలదాస పోష
ప్రదక్షిణ నమస్కారము
అర్పించెద బ్రోవవయ్య ॥౧౩॥

## 103. యాల పాట [మర్రిచెట్టు పాట]

1. అంతులేని దక్షిణాన-వింతయైన మర్రి చెట్టు
నాల్గు చెరగు లావరించింది-ఆ చెట్టు నీడ
అంతటాను తానై వెలసిందీ ॥

2. చెట్టువంక చూచితేను-చెట్టు క్రింద నిలచితేను
చల్లనైన గాలి వీచేను-ఆ చెట్టునీడ
చింతలేని నిదుర గలిగేనూ ॥

3. నూరు గాదు వేలూ గాదు-జీవకోటి నెంచరాదు
చెట్టునీడ నాశ్రయించేరూ-ఏ భీతి లేక
హాయిగానూ విశ్రమించేరూ ॥

4. ఏమికోరి వచ్చినారూ-ఏమి వారికిచ్చినారు
చెప్పవారు ఎవ్వరున్నారూ-ఆ చెట్టునీడ
కోర్కెలన్ని తీరి యున్నారూ ॥

5. గ్రుడ్డివారా కుంటివారా-మాట రాని మూగవారా
మతులు లేని చపలు లున్నారా-ఆ చెట్టునీడ
కూడు లేని పేదలున్నారా ॥

6. తల్లిదండ్రి సతులు సుతులు-బంధు మిత్రులేమైనారు
మేడ మిద్దెలన్నీ మరిచారు-ఆ చెట్టునీడ
భోగ భాగ్యాలన్నీ మరిచారు ॥

7. సరస సల్లాపాలే గాదు-విందు భోజనాలే గాదు
మంచి మాటలెన్నో విన్నారు-ఆ చెట్టునీడ
ఏడలేని సుఖము గన్నారు ॥

8. ఊరుగాదు పల్లెగాదు-కొండరాళ్ల మిట్టలోన
వన్నె చిన్నెలెన్నో చూచారు-ఆ చెట్టునీడ
ఏడలేని వింత కన్నారు ॥

9. క్షేత్రాలన్ని చూచినారు-యాత్రలన్నీ చేసినారు
తీర్థ స్నానాలన్నీ చేశారు-ఆ చెట్టునీడ
దేవ లోకాలన్నీ చూచారు ॥

10. ఇంద్రజాల మాయలేమో-మణి మంత్ర సిద్ధులేమో
యక్షిణీతంత్ర విద్యలేమో-ఆ చెట్టునీడ
వింతలన్నీ చూడగన్నారు ॥

11. యజ్ఞములా యాగములా-దేవాలయ నిర్మాణాలా
ఉత్సవాలు ఎన్నో చూచారు-ఆ చెట్టునీడ
వేదఘోష లెన్నో విన్నారు ॥

12. సత్యముగ నేడు మనకు-నిత్యమైన తావు దొరికె
ప్రత్యవాయమేమి కాబోదు-ఆ చెట్టునీడ
భద్రమనుచు యాద మరిచారు ॥

13. తల్లి ఒళ్లో పావరీతి-ఒళ్లు మరచియున్న వేళ
కల్లచేసి మాయమయ్యేను-ఆ మఱ్ఱి చెట్టు
వొల్లు పోయె ఆశలన్నీను ॥

14. ఘోడు మనుచు ఏడ్చినారు-నేలపైన దొర్లినారు
దిక్కులేక అల్లాడినారు-ఆ చెట్టు కొరకు
దిక్కులన్నీ వెదకుతున్నారు ॥

15. కంటినీరు కాల్వలాయె-మతులులేని మాటలాయె
దిక్కులేని బ్రతుకులాయెనూ-ఓ మఱ్ఱి చెట్టా
అంతులేని దుఃఖమాయెనూ ॥

16. ఏ లోకాని కేగినావూ-ఏ రూపములో నున్నావూ
ఎన్నటికి నిన్ను చూచేమూ-ఓ మఱ్ఱి చెట్టా
ఎట్లు నిన్నూ చేరుకుందూమూ ॥

17. తల్లి నీవె దండ్రీ నీవే-గురువు నీవే హితులు నీవే
దైవమీవే ననుచూ నున్నాము-ఓ మఱ్ఱి చెట్టా
ఉన్నదంతా నీదే నన్నామూ ॥

18. పాలలోనే ముంచురావో నీంలోనే ముంచుతావో
భారమంతా నీదే నన్నాము-ఓ మఱ్ఱి చెట్టా
మాన ప్రాణాలన్నీ యిచ్చాము ॥

19. ఏమి చేసి పోయినావు- ఏమి చూపి పోయినావు
ఎవరికప్పగించి యున్నావు-ఓ మఱ్ఱి చెట్టా
ఎప్పటికి తిరిగి వస్తావు ॥

20. ఇంత కఠినమైన మనసు-ఇంత పంతమైన నడక
సుంతయైన కరుణ లేదాయె-ఓ మఱ్ఱి చెట్టా
ఒక్క మాటయైన రాదాయె ॥

21. చెట్టులారా గుట్టలారా-పుట్టలారా మిట్టలారా
మీరలైన చూచియున్నారా - మా చెట్టు జాడ
గుట్టు తెలిసి చెప్పకున్నారా ॥

22. సర్వమెరుగు సాక్షులైన-సూర్య చంద్ర దేవులారా
సర్వసాక్షి కాలపురుషుడా-మా చెట్టు జాడ
మీరలైన యెరుగకున్నారా ॥

23. కొండ మీద నిలచియున్న-వెండి కొండసామి తనయా
అండ నీవే యనుచు నమ్మాము-ఓ కార్తికేయా
చెట్టు జాడ చెప్పుమన్నాము ॥

వచనము : ఈ ప్రకారముగా విలపిస్తున్న భక్తజనులను చూచి దయాంతరంగుండైన శ్రీవల్లీదేవసేన సమేతుండగు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిట్లను చున్నారు-

24. సర్వమయుడు సర్వసాక్షి-సర్వసృష్టి కారణుడు
సర్వభూతమయుడు విష్ణుండు-పరమేశ్వరుడు
సర్వలోకైక రక్షకుండు ॥

25. శివుడనుచు విష్ణువనుచు-బ్రహ్మయనుచు గణపతనుచు
ఇంద్రుడనుచు విరాడనుచును-మాయలో బడి
వేరువేర తలచుచున్నారు

26. అండాండములు-పిండాండములు
బ్రహ్మాండములు-బ్రహ్మమూను
పదునాల్గూ భువనములన్నీ-నే సృష్టి చేసి
అంటులేక చూచుచున్నాను ॥

27. స్థూలసూక్ష్మ భేధములచే-తత్వ భేధములను చేసి
ఈశ్వరుండు జీవుడనుచును-పంచీకరించి
మాయ చేయ తెలియలేరైరి ॥

28. తత్త్వమసి యన్నమాట-సర్వం ఖిల్విదం బ్రహ్మము
ఏకమే వాద్వితీయం బ్రహ్మ-మన్న మాటలు
తెలుసుకొంటే తెలివి పొందేరు ॥

29. కన్ను మూసి చూచితేను-కన్ను తెరచి చూచితేను
ఎన్ని పనులు చేయుచుంటేను-అంతట యున్నా
చెట్టు యేల మీరు కనలేరు ॥

30. చెట్టునందు భక్తియుంటే-చెట్టు మీరు నమ్మి యుంటే
చెట్టు మీరు యేలకనబోరు-గుట్టు తెలిసితే
చెట్టు ఎవరు మీరు ఎవరయ్యా ॥

వచనము : అని యింకా యేమని చెప్పుచున్నారనగా—

31. మున్నులోక ప్రభువులైన-బ్రహ్మ విష్ణు లిద్దరూను
సర్వలోక ప్రభువు మహిమలు-కనగోరియు
హంస వరాహమ్ము లైనారు ॥

32. స్వర్గ మర్త్య పాతాళమ్ము-సత్యలోకమ్ముల వరకు
వెదకి వెదకి చూచి యున్నారు-లోకమ్ములన్నీ
లింగమయమని తెల్పుకొన్నారు ॥

33. అండపిండ బ్రహ్మాండాలు-ఇంద్రాది దిక్పాలకులు
మక్షికాది సర్వజీవులు-యీ చరాచర
మంత లింగ రూప మన్నారు ॥

34. లింగ మహిమ చెప్పుకొన్న-లింగపూజ చేసుకొన్న
లింగ కథలు చెవుల వింటేను-లింగని దయచే
లింగరూప మెచ్చునన్నారు ॥

వచనము : కనుకనే ఓ శిష్యులారా !-

35. వరదుడైన వృక్షరాజు-కరము కనికరమ్ముతోను
పరమ పావనమౌ నర్మదా-గర్భంబులోన
బాణ లింగ మందు నున్నాడు ॥

36. శైవలోక చూడామణి-బాణచక్రవర్తి మున్నూ
ఆత్మ లింగముల పూజించి-నర్మదా నదీ
తీర్థమందు నిక్షేపించాడు ॥

37 నమ్మియున్న వారలారా భక్తియున్న శిష్యులారా
ప్రేమయున్న వారలందరూ-స్వామిని తెచ్చి
చెట్టుయున్న చోట నిలపండి ॥

వచనము

ఈ ప్రకారముగా తమ సర్వస్వము బాణలింగ రూపమున నర్మదా గర్భములో దాగియున్న వృత్తాంతము విని భక్తులందరునూ సంతోష సముద్రములో మునింగిన వారై ఒక్క చోట సమావేశమై వృక్షమున్న తావున ఆలయమును నిర్మయించుకొని అందులకు కావలసియున్న ధనమును సమకూర్చుటకు ప్రయత్న పడుచుండిరి.

మరియును, నర్మదా నదీ పవిత్ర తీర్థంబుల బాణలింగ స్వరూపియై దాగియున్న వృక్షరాజును గొనివచ్చుటకు ఇద్దరు శిష్యులు[1] బయలుదేరినారు.

---

1. బ్రహ్మశ్రీ వేదమూర్తులైన కనక సభేశ దీక్షితులు,
శ్రీ అచ్యుతన్న గోపాల శర్మ - సం॥

## 104. రాగం-నాటకురంజి : తాళం-త్రిశ్ర(రూపకం)

ప॥ రమ్మని పిలచే దొరా-కొమ్మని వరమిచ్చే దొరా ॥ర॥
నమ్మిన నిజదాసుల,మ-నమ్ముల వసియించే దొరా ॥ర॥

అ.ప॥ కమ్మని చిరునవ్వుల వెద-జల్లెడి చక్కని దొరా
యిమ్ముగ తేనియలూరెడి-చల్లని మాటల దొరా ॥ర॥

చ॥ నీదు పల్కులెట విందురా-నీదు తళుకులెట కందురా
కలువలరాయని గేరెడు-కలికి మోమునెట కందురా

దు॥ అరమర చేయుదు వటరా
మరచి యుంట తగునటరా
పళుమలగిరి కార్తికేయ
గోపాలదాస గేయ ॥ర॥

## 105. రాగం-కేదారగౌళ : తాళం-ఆది

ప॥ స్వామీ, నా మనవి వినవదేమి
కానరావదేమీ సద్గురు ॥స్వా॥

అ.ప॥ కామిత వరదాయకుడవనుచు నిను
నీమముతో భజియించితిని-సద్గురు ॥స్వా॥

చ॥ అజ్ఞానాంధ త-మిస్రములోబడి
విజ్ఞానుల నెరుగజాలనైతిని
కన్నులుండి గ్రుడ్డివాడనైతి, నా
పన్నుడ నిన్నే నమ్మినాడను

దు॥ సన్నుతించు తీరులెరుగను, కను
సన్నలెరిగి నిలచు తీరులెరుగను
పళుమల గిరివాస-నీదు శ్రీపద
దాసుడ గోపాల నామధేయుడ. ॥స్వా॥

# ఇతర రచనలు[1]

## 106. రాగం-శంకరాభరణం : తాళం-ఆట

ప॥ ఎంతని దండింతురా-గోపాల కృష్ణా
వింతలు నేర్చితివిరా ॥ఎం॥

అ.ప॥ రారా కృష్ణాయని-ప్రేమతో బిలచిన
సారెకు వినవు, నీ-సాకు తెలిసెను నాకు ॥ఎం॥

చ॥ అల్లరి చేసితివా-యిల్లిల్లు తిరిగి
గొల్లల మేపితివా
చిల్ల పనులను సేయ-నొల్లనని నాతో
కల్లలు కొల్లలుగా-బల్కితివి గదరా

దు॥ అలుసుగలను-అత్త కోడండ్ల
నక పిన్నలు పెద్దలెల్లరు
చాల గోలల నీదు చేష్టలు
వీధి వీధుల చెప్పసాగిరి ॥ఎం॥

చ॥ ఇది ఏమి కర్మమురా-ననుగన్న తండ్రి
మన్నును తింటివిరా
పాలు పెరుగు వెన్న-జున్ను మీగడలెన్నొ
తిందువు కొల్లలుగా-మన యింటిలో

దు॥ తిట్టినను భయపడవు-ఎంతో
కొట్టినను లక్ష్యంబు సేయవు
కష్టమాయెను నీదు చేష్టలు
దుష్టతనమును మాన్పెటులో ॥ఎం॥

చ॥ పూతనాంతకు డందునా-కాళీయుని
మదమణచితి వందునా
పిన్నచేష్టలు కావు-పెద్దతనము లేదు
మాయ తెలియలేదురా-నను గన్న తండ్రి

దు॥ సమ్మతిగ నీ దాసులు-నీ
నామ భజనము సేయ దయతో
తిమ్మసముద్రము[2] నందు-నర
హరి రూపుదాల్చిన మాయగాడవు ॥ఎం॥

---

1. శ్రీలలితానందాశ్రితుడు కాక పూర్వపు రచనలు
2. కృతికర్త స్వగ్రామం : ప్రకాశం జిల్లా

## 107. రాగం-తిలకామోద్ : తాళం-ఆది

ప॥ జగదేక పావనీ-ఓ జనని

చ॥ నిగమాదులు నిను పొగడనేరరట
జగములన్నిటను చరియింతువట

॥౧॥ నినుగనగా నరులేరికి కాదట
శూలిని, అఘనిర్మూలిని, కాత్యాయని ॥జ॥

## 108. రాగం-శివరంజని : తాళం-

ప॥ తల్లీ, సుమశర జననీ
భవనాశనీ-భయహారిణి
మమ్ము బ్రోవ వేగ రావ ॥

చ॥ మురహరురాణి-కమలాలయినీ
సతతము భక్తుల బ్రోవుము తల్లీ
పరావర వర తనయా
సదాచారిణి-సరస గుణీ
నిను బ్రోచిన వారికి-సిరులొసగితివట

దు॥ ఇందిరా సుందరీ-ఇందు సోదరీ
బాలికలము చాల భక్తితో
పూజ సేతుమో జననీ
ఆరగింపగదె వేగమె తల్లీ ॥

## 109. రాగం కాంభోజి : తాళం-

నోరు తెరచి చూపరా-నీ ॥నో॥
పరా, ఓధీరా, ఇటురారా, బాలకృష్ణా-నీ ॥నో॥
నోరు తెరచి చూపు-వారిజాక్ష నాకు
తీరుగ జూచెద-పారిపోకురా కృష్ణా ॥నో॥

## 110. రాగం-మధ్యమావతి : తాళం-

ప॥ మంగళం యదుపుంగవా-జయ ॥

అ ప॥ మంగళ దాయక, రంగనాయక-జయ ॥

చ॥ చిన్ని కృష్ణా రారా-చిన్ని తనయా రార
మన్ను తిన గానేర-ఎన్న యశోదకు
ఉన్నతమౌ పర్వతమ్ములతో గూడి
లోకంబులను నోట-చూపించితి వటరా ॥

## 111. రాధా మాధవం (నృత్య రూపకం)

ప్రార్థన : పావన శుభహా-హరి
పాలన సేయగ రావా
పాపహరా సంతాపహరా
హే భక్త జనావన రారా
హరే మురారే,పు
రారి వినుత శౌరీ ॥

సమూహం : ఆనందం-ఆనందం-ఆనందం

సూత్రదారి : హోయ్ ! హోయ్ ! హోయ్

సమూహం . ఆనందం-ఆనందం-ఆనందం

సూత్రదారి : (షైయర్)
కాలుడు శారదతో వెన్నెల పాన్పున పవళించె
వెన్నెల వేడికి విరహుల హృదయమ్ములు కాలె॥

సమూహం : ॥కోరస్॥
కాలుడు శారదతో వెన్నెల పాన్పున పవళించె
వెన్నెల వేడికి విరహుల హృదయములు ద్రవించె॥

సూత్రధారి : ॥సాకీ॥
హే విభావరీ....మనమోహన తను వల్లరీ
రాగ తాళగతి ఛల్లరి
(3 మారులు పాడవలెను)

సమూహం రాధా మాధవ గాధ
వీనుల విందగుబోధ
(3 మార్లు పాడవలెను)

రాధ (ప్రవేశం)
సఖులారా ! సఖులారా !
నాధు జాడ గనరే .... నా
నాధు జాడ గనరే ॥స॥
నల్లనైనవాడు-తెలి
కన్నుల సోయగమువాడు
చల్లని చిరునవ్వులు-వెద
జల్లెడువాడు
శిరసున పింఛం-కరమున కుంఛం
ముఖమున మధుమురళీ నాదం (నిష్క్రమణ) ॥స॥

సమూహం సఖులారా ! సఖులారా !
(గోపికలు) నాధు జాడ గనరే ॥

కృష్ణుడు : (ప్రవేశం)
రాధా ఎటు పోయెనో
కంటిరేసఖా ! కంటిరేసఖా ! ॥
జుంటి తేనియలు మాటలు
వింట విడని వాల్చూపులు
అకటా ! నను గికురించి
ఎటు పోయెనా కనగజాల ॥రా॥

సమూహం రాధా ఎటు పోయెనో
(గోపకులు) వింటిరే సఖా ॥రా॥

గోపకులు : నల్లాని ఎన్నెల్లోన
తెల్లా యిసుకల్లోన
ఆడుకుందాము రావయ్యో
కిట్టయ్యో ! ఆడుకుందాము రావయ్యో

కమ్మని నీదు మురళీ
నల్లంగా వాయిస్తే
ఎగిరేటి గువ్వల జంట
మేసేటి ఆవుల మంద
పారేటి యమునా నీరు
నిలిసి వుంటాయి-రావయ్యో
కిట్టయ్యో ॥వ॥

గోపికలు :

1. పెరుగు చిల్కనా–నే
చిల్కి కుల్కనా
కుల్కి ప్రేమ డోలికలో
నూగి యాడనా-నే
తేలి యాడనా ॥

2. వెన్న తీయనా-నే
వెన్నన కియనా
వెన్నని కని కన్నుల పం,
డుగను సేయనా ॥

3. పాట పాడనా–నే
యాట లాడనా
పాట పాడి కృష్ణునితో
నాట్య మాడనా ॥

గోపికలు, గోపకులు } వ॥ వేగరావోయీ-కృష్ణయ్యా
వేగరావోయీ
జాలిమాలి జాలము సేయ
తాళ జాలమురా-విరహము
నోర్వ డాలమురా ॥వే॥

దు॥ సరగున మా మొర వినవోయీ
బిరబిర నీవిటు రావోయీ
మోహనమగు నీ మురళీ నాదము
వినిపింపగదోయీ-మాకు
కనిపింపగదోయీ

కృష్ణుడు : సఖులారా ! సఖులారా !
చేరి యాడ రండు-నాతో
కూడి యాడ రండు ॥స॥

సమూహం : ఆనంద మాయెనుగా
మోహన కృష్ణుడు
మనతో ఆడగ ॥ఆ॥
యమునా తీరము
బృందావనము
కన్నుల విందుగ
కిళకిళ లాడగ ॥ఆ॥

(ఆడుతూ పాడుతూ నిష్క్రమించెదరు)

సూత్రధారి : రాధామాధవ గాధ
వీనుల విందగు బోధ
సా[illegible] కధ
మేటియైన [illegible]ధ ॥రా॥
(అవనిక జారును)

49745

# కవి ప్రశంస

తే.గీ॥ కీర్తిశేషుడతడ శేషకీర్తి ధనుడు
మధుర కీర్తనకర్త సుమధురగాన
వేత్త శాస్త్రయోగ జటిల విషయవేత్త
కర్మనిష్ఠుండు గోపాలశర్మ భువిని॥

తే.గీ॥ రుద్ర యాగము జేసి సమృద్ధి బడసె
భక్తి వైరాగ్య చింతన శక్తి తోడ
లలిత యానంద మౌనిని గొలిచి మిగుల
కరుణ శీలుడు సద్గ్రంథ కర్తయయ్యె॥

—పూసపాటి వేంకటగణేష్
హైదరాబాదు



# మంగళం

కం॥ మంగళమో శిఖివాహన
మంగళమో దివ్యదేహ మంగళ రూపా
మంగళము పళుమలాధిప
మంగళమో కార్తికేయ మహిమోపేతా॥

—అచ్యుతన్న సుబ్బారావు



రచయిత : కీ॥శే॥ శ్రీ అచ్యుతన్న గోపాలశర్మగారు

జననం : 13-9-1908

మరణం : 28-3-1968

జన్మస్థలం : తిమ్మసముద్రం, ప్రకాశం జిల్లా

రచనలు : ముక్తిమార్గము

శ్రీ సుబ్రహ్మణ్య భజనావళి

శ్రీ లలితానంద గురుపూజా విధానము
(అముద్రితము)

శ్రీదేవీ నవరాత్ర పూజా విధానము
(అముద్రితము)

గోపాలదాస కృతులు.